సంపుటి : 18
సంచిక : 228
Vol : 18
Issue : 228

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

పీపుల్స్‌డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, మంగళవారం 10 నవంబర్ 2026
Warangal, Tuesday 10 November 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts

విషగాలితో విలవిల



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్ నగరాన్ని వాయు కాలుష్యం వణికిస్తోంది. ఒకప్పుడు స్వచ్ఛమైన వాతావరణానికి పేరొందిన నగరం ఇప్పుడు కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది. దేశ రాజధాని ఢిల్లీని తలపించేలా హైదరాబాద్‌లోనూ గాలి నాణ్యత దారుణంగా పడిపోతోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్ పరిధిలోని పలు ప్రాంతాలు కాలుష్య హాట్‌స్పాట్‌లుగా మారుతున్నాయి. శేరిలింగంపల్లి, మణికొండ, గచ్చిబౌలి పరిసరాల్లో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి చేరినట్లు తాజా గణాంకాలు సూచిస్తున్నాయి. అందుబాటులో ఉన్న కాలుష్య గణాంకాల ప్రకారం హైదరాబాద్ మొత్తం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 410గా నమోదైంది. ఇది అత్యంత తీవ్రమైన కాలుష్య పరిస్థితిని సూచిస్తోంది. సాధారణంగా పీఎం 2.5కు సూచించిన సురక్షిత పరిమితి 60 మైక్రోగ్రాములు కాగా.. ప్రస్తుతం 278 మైక్రోగ్రాములకు చేరింది.

(మిగతా 5లో...)

ఢిల్లీతో పోటీపడుతున్న హైదరాబాద్

ఐటీ కారిడార్‌కు కాలుష్యం సెగ...

ప్రమాదకరంగా గాలి నాణ్యత సూచీలు

క్యాన్సర్ బాధితులకు బిగ్ రిలీఫ్

137 రకాల మందుల ధరలు భారీగా తగ్గింపు



పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న లక్షలాది మంది రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. ప్రాణాంతక క్యాన్సర్ చికిత్సలో వినియోగించే 137 రకాల కీలక ఔషధాల ధరలను ఏకంగా 96.45 శాతం వరకు భారీగా తగ్గించింది. సోమవారం నుంచే ఈ నూతన ధరలు అమలులోకి వస్తున్నాయి. ఔషధాల ధరల నియంత్రణ సంస్థ అయిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. ఈ నిర్ణయంతో క్యాన్సర్ రోగులకు ఏటా దాదాపు రూ.3,540 కోట్ల మేర ఆర్థిక భారం తగ్గనుంది. తాజా ధరల సవరణలో భాగంగా మొత్తం 534 రకాల ఔషధాల ధరలు తగ్గగా అందులో పేటెంటెడ్, కాంబినేషన్లతో కూడిన 137 షెడ్యూల్డ్ క్యాన్సర్ ఔషధాలు ఉన్నాయి.

క్యాన్సర్ మందుల రిటైల్ మార్కెట్‌లో జరుగుతున్న అధిక లాభార్జనకు చెక్ పెడుతూ ఎన్‌పీపీఏ స్పష్టమైన ఆదేశాలు జారీ

(మిగతా 5లో...)



కలెక్టర్‌కు జైలుశిక్ష

- తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు
- రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణరెడ్డికి షాక్
- ఆరునెలలు జైలు, రూ.2వేల జరిమానా...
- కోర్టు ఉత్తర్వులు బేఖాతర్ ఫలితం...



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఉద్దేశపూర్వకంగా కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయలేదని తేల్చిన తెలంగాణ హైకోర్టు ఆయనకు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. దీంతోపాటు రూ.2 వేల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. అయితే తీర్పుపై అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న కొన్ని భూములను తొలగించాలన్న వినతిని పరిశీలించడంలో కలెక్టర్ నిర్లక్ష్యం వహించడమే

(మిగతా 5లో...)

మామ మా(మి)యా

భూముల విషయం చూసుకో... 'మామ'కు ఎమ్మెల్యే ఆర్డర్?

కబ్జాలపై బడా రాజకీయ నీడ...

- కబ్జాల వెనుక ఇంకెన్నెన్ని బంధాలో...
- మామమియా మధ్యవర్తిత్వమా...?
- వెంకటాపూర్ మండలంలో ఎడతెగని కబ్జా కలకలం..
- అక్రమ యవ్వారంలో మామ మియాకు సంబంధం ఏంటి..?
- ఎమ్మెల్యే తలదూర్చడంలో మతలబ్ ఏమిటో?
- 874 ప్రభుత్వ భూమి.. 875 పట్టా భూమి..
- 875 పేరుతో 874లోకి ఎలా చేరబడ్డారు..?

2వ పేజీలో..

మొగుళ్లపల్లి మండలం ఇప్పలపల్లిలో కబ్జా కథ...

రూ.50 లక్షల ప్రభుత్వ భూమి కబ్జా కోరల్లో..!	పంచాయితీ పాలకవర్గం ఫుల్ సపోర్ట్?	అధికారుల మౌనం దేనికి సంకేతం..
ప్రశ్నిస్తే అక్రమ కేసుల బెదిరింపులు	ఎస్సారెస్పీ, ఆర్‌అండ్‌బి అధికారులు సర్వేకే పరిమితం...	చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?



సర్కారు స్థలం గోవిందా!

2వ పేజీలో..

వివరాలు : 2వ పేజీలో...

గ్రహణ ఘడియల్లో ప్రెస్‌క్లబ్

- కాలం చెల్లినా వదలని వైనం...
- విడుపు కాలం వచ్చేదెన్నడు... గ్రహణం విడేదెన్నడు?
- ఇంతకాలం పదవిలో ఉండి జర్నలిస్ట్‌లకు చేసిందేమిటి?
- బైలా కాగితాలకేనా? ఆచరణకు పనికి రావా?
- కాలం చెల్లిన కమిటీతో ప్రెస్‌క్లబ్ అలంకారప్రాయం..
- మండిపడుతున్న సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు
- వాట్సాప్ గ్రూపులకే పరిమితమైన 'పోరాటాలు'
- ఇంకెన్నాళ్లో కలం యోధుల నిరీక్షణ?



2వ పేజీలో..



వెలుగుల పండుగలో చీకట్లు

- దీపావళి బాణసంచా ప్రమాదాలు...
- హైదరాబాద్‌లో కంటి ఆస్పత్రులకు క్యూ
- సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి 32 మంది బాధితులు

5లో

- ఒకరికి చూపు కోల్పోయే పరిస్థితి!?

చెట్టు కింద ఐటీ..

- పార్కుల్లో డిజిటల్ కొలువులు..
- ఐటీ ఉద్యోగులకు గమ్మత్తయిన వార్త
- అవసరమైన సౌకర్యాల కల్పనకు సమాయత్తం



సర్కారు స్థలం గోవిందా...

- మొగుళ్లపల్లి మండలం ఇప్పలపల్లిలో కబ్జా కథ...
- రూ.50 లక్షల ప్రభుత్వ భూమి కబ్జా కోరల్లో..!
- పంచాయితీ పాలకవర్గం ఫుల్ సపోర్ట్?
- అధికారుల మౌనం దేనికి సంకేతం..
- ప్రశ్నిస్తే అక్రమ కేసుల బెదిరింపులు
- ఎస్సారెస్పీ, ఆర్‌అండ్‌బి అధికారులు సర్వేకే పరిమితం...
- చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

పీపుల్స్‌డైరీ-నిఘా టీం
(మొగుళ్లపల్లి)

మొగుళ్ళపల్లి మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి వివాదం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సుమారు 50 లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే అధికారులు మౌనంగా ఉండటం వెనుక ఎవరి అండ ఉందనే ప్రశ్న గ్రామస్తుల్లో వ్యక్తమవుతోంది.

అనుమతులు లేకుండానే నిర్మాణాలు..?

గ్రామస్తుల కథనం ప్రకారం, ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో ప్రహరీ గోడ, ఇంటి నిర్మాణం, ప్రైవేట్ పాఠశాల భవనం, సెప్టిక్ ట్యాంక్, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారని ఆరోపిస్తున్నారు. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల పరిరక్షణ ఆశయాలకు తూట్లు పొడిచే చర్యగా జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ నోటీసులను బేఖాతరు చేస్తూ బెదిరింపులు..

ఈ అక్రమ నిర్మాణాలపై గతంలో పంచాయతీ కార్యదర్శులు నోటీసులు జారీ చేసినా, భూకబ్జాదారుడు బెదిరింపులకు పాల్పడుతున్నాడని, దగ్గరుండి వార్డు మెంబర్లే బిల్డింగ్ నిర్మాణాన్ని చేయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో ఇప్పలపల్లిలో పంచాయతీ పాలకవర్గం ఉందా? లేదా? అనే అనుమానం కలుగుతోందని వారు ప్రశ్నిస్తున్నారు.

ప్రశ్నిస్తే అక్రమ కేసుల బెదిరింపు..

ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ప్రయత్నించే వారిపై అక్రమ కేసులు బనాయించేందుకు కుట్రలు జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడే బాధ్యత ఎవరిది అని వారు నిలదీస్తున్నారు.

ఈ వ్యవహారంపై త్వరలోనే రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టేందుకు గ్రామస్తులు రంగం సిద్ధం చేస్తున్నారు.

గ్రామస్తుల విన్నపం..

ఈ నేపథ్యంలో విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఆ పాఠశాలలో విద్య నేర్పే గురువులకు ఇప్పలపల్లి గ్రామస్తులు బహిరంగ విన్నపం చేస్తున్నారు. "అక్రమంగా ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఆ ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులను పంపించకండి.. ప్రభుత్వ భూమిని కాపాడండి. విద్య నేర్పే గురువులారా.. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు సహకరించండి. ఇప్పలపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలను బహిష్కరించండి" అని వారు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

సర్వే చేశారు... చర్యలు మరిచారా..?

ఇప్పలపల్లిలోని ఆ ప్రైవేటు పాఠశాల పరిసరాల్లో ఎస్సారెస్పీ, ఆర్‌అండ్‌బీ అధికారులు గతంలో సర్వేలు నిర్వహించినప్పటికీ ఆక్రమణల తొలగింపుపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎస్సారెస్పీ కాల్వను ఆక్రమించి నిర్మించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సెప్టిక్ ట్యాంక్, మరుగుదొడ్లను ఇప్పటివరకు కూల్చివేయకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆర్‌అండ్‌బీ అధికారులు సైతం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అధికారులు సర్వేలు చేయడానికే పరిమితమవుతున్నారా? ఆక్రమణలపై చర్యలు తీసుకోకుండా వెనుకడుగు వేయడం వెనుక ఎవరి ఒత్తిళ్లు ఉన్నాయి? ఈ తతంగం వెనుక ఉన్నది ఎవరు? అనే ప్రశ్నలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.



ఆ పాఠశాలలో ఎస్సారెస్పీ, ఆర్ అండ్ బి అధికారుల సర్వే


వార్డు మెంబర్లు బిల్డింగ్ పనులు చేస్తున్న దృశ్యం




పంచాయతీ కార్యదర్శులు నోటీసులు అంటించిన దృశ్యం





చెట్టు కింద ఐటీ..

- పార్కుల్లో డిజిటల్ కొలువులు..
- ఐటీ ఉద్యోగులకు గమ్మత్తయిన వార్త
- అవసరమైన సౌకర్యాల కల్పనకు సమాయత్తం

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వినూత్న నిర్ణయం అమలుకు సిద్ధమైంది. ఇకపై ఐటీ ఉద్యోగు లు ఆహ్లాదకర వాతావరణం మధ్య పార్కుల్లో నుంచి తమ విధులు నిర్వహించే అవకాశం లభించ నుంది. ఇందుకోసం 'వర్క్ ఫ్రమ్ పార్క్' సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఐటీ ఉద్యోగుల్లో పెరుగుతున్న వర్క్ ఫ్రమ్ హోం సంస్కృతిని దృష్టిలో పెట్టుకుని ఈ వినూత్న ఆలోచనకు రూపకల్పన చేస్తున్నారు. ఇందు కోసం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దాదాపు 300 పార్కులను సిద్ధం చేస్తోంది. నామ మాత్ర పు ఫీజులు వసూలు చేయనున్నారు. ఉద్యోగుల కోసం వైఫై, వర్కింగ్ డెస్క్‌లు, చార్జింగ్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులోకి తెస్తున్నారు.

ఉద్యోగుల్లో మానసిక ప్రశాంతతను పెంచి, పచ్చని ప్రకృత్యాలయంలో పనులు చేసుకునేలా ఈ సరి కొత్త కాన్సెప్ట్ ను ప్రవేశ పెట్టినట్లు వెల్లడించారు. దుబాయ్‌లో ప్రారంభమైన ఈ తరహా వర్క్ ఫ్రమ్ పార్క్ థీమ్‌ను స్ఫూర్తిగా తీసుకుని, భారతదేశంలోనే మొదటిసారిగా సైబరాబాద్ పరిధిలో దీనిని అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు.

సాధారణంగా పార్కులను ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో నడక, వ్యాయామం కోసం వినియోగిస్తుంటారని, మిగిలిన సమయాల్లోనూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ఈ ప్రాజెక్టును రూపొందించామని చెప్పారు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, మాదాపూర్ ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టు కింద రెండు చోట్ల ఈ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పార్కుల్లో ఉద్యోగులు ల్యాప్‌టాప్‌లతో కూర్చుని పనిచేసుకునేందుకు ప్రత్యేక వర్కింగ్ డెస్క్‌లు, ఫిక్స్‌డ్ చైర్లు, ల్యాప్‌టాప్ చార్జింగ్ పాయింట్లు, హైస్పీడ్ వైఫై సదుపాయాలు కల్పించనున్నట్లు కమిషనర్ వివరించారు.

భద్రత కోసం సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయడంతోపాటు అల్పాహారం, పానీయాల కోసం కియోస్క్ కేంద్రాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వీటి నిర్వహణ ఖర్చుల కోసం నామమాత్రపు ఫీజు వసూలు చేయాలని భావిస్తున్నామని, పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే రాబోయే రోజుల్లో 30 నుంచి 40 పార్కులకు ఈ సదుపాయాన్ని విస్తరించే అవకాశం ఉంది.

గ్రహణ ఘడియల్లో ప్రెస్‌క్లబ్

- కాలం చెల్లినా వదలని వైనం...
- విడుపు కాలం వచ్చేదెన్నడు... గ్రహణం విడిచేదెన్నడు?
- ఇంతకాలం పదవిలో ఉండి జర్నలిస్ట్‌లకు చేసిందేమిటి?
- బైలా కాగితాలకేనా? ఆచరణకు పనికి రావా?
- కాలం చెల్లిన కమిటీతో ప్రెస్‌క్లబ్ అలంకారప్రాయం..
- మండిపడుతున్న సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు
- వాట్సాప్ గ్రూపులకే పరిమితమైన 'పోరాటాలు'
- ఇంకెన్నాళ్లీ కలం యోధుల నిరీక్షణ?

కొండపర్తి కిరణ్
(పీపుల్స్ డైరీ-ప్రధాన ప్రతినిధి)

"గత కమిటీ కాలం చెల్లిపోయింది... వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం" అని అవినీతి నిందలేసి, భావోద్వేగమైన నినాదాలతో గద్దెనెక్కిన ప్రస్తుత కమిటీ నాయకులు, ఇప్పుడు తామే కాలం చెల్లిన పాలకవర్గంగా మారి కూర్చోవడంపై సభ్యులు మండిపడుతున్నారు. అధికారం చేపట్టిన కొత్తలో ఎజెండాలు రాసుకొని జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం అంటూ గొప్పలు చెప్పి తీరా ఓవైపు చేసిందేమీలేక మరోవైపు కాల పరిమితి ముగిసినా ఎన్నికల మాట ఎత్తక పోవడంతో తీవ్ర విమర్శల పాలవుతున్నారు. ఇదిలాఉంటే గత పాలక వర్గంమే కొంత మేర నయమని, ప్రెస్ క్లబ్‌కి కొంత ఆదాయం సమకూరేలా చేశారని, ప్రస్తుత పాలకవర్గమైతే కనీసం ఏం చేయలేకపోయిందని మెజార్టీ సభ్యులు తలలు పట్టుకుంటున్నారు. ఇంత గోల జరుగుతున్నా తమని కాదు అన్నట్టుగా వ్యవహరించడం ప్రస్తుత ఉన్న కాలం చెల్లిన కమిటీకే ఆ ఘనత దక్కుతోందని కొందరు జర్నలిస్ట్‌లు ఆరోపిస్తున్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిలబడాల్సిన ప్రెస్ క్లబ్, నేడు కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకు, యూనియన్ల ఆధిపత్య రాజకీయాలకు నిలయంగా మారింది అన్న విమర్శలు కూడా



వినిపిస్తున్నాయి.

ఆధిపత్య పోరులో బలైపోతున్న జర్నలిస్టుల సంక్షేమం?

ప్రెస్ క్లబ్ కమిటీ పనిచేస్తోంది సాధారణ జర్నలిస్టుల సంక్షేమం కోసమా? లేక యూనియన్ల ఆధిపత్యాన్ని నిరూపించుకోవడానికా? అనే ప్రశ్నలు క్షేత్రస్థాయి పాత్రికేయుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. తమకు జైకొట్టే వారికి, మనోళ్లే అనుకునే వర్గానికే విలువ ఇస్తున్నారని, ఫలాలు దక్కుతున్నాయనే చర్చలు సైతం జరుగుతున్నాయి. కొందరి యూనియన్ నాయకుల మధ్య నడుస్తున్న అంతర్గత సమరం వల్ల క్షేత్రస్థాయిలో కష్టపడే జర్నలిస్టులకు దక్కాల్సిన సదుపాయాలు, సంక్షేమ పథకాలు అడుగున పడిపోతున్నాయంటున్నారు.

నిరీక్షణలోనే జర్నలిస్ట్‌లు... నాయకుల అంకెల గారడీలు?

సమాజ సమస్యలపై పోరాడే కలం యోధులలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు, నేడు తమ సొంత ప్రెస్ క్లబ్ సభ్యత్వం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడింది. "ఇంద్ల స్థలాలు ఇప్పిస్తాం" అంటూ అంకెలతో కూడిన కమిటీలు వేయడం, ఆ తర్వాత వాటిని పక్కన పడేయడం నాయకులకు అలవాటుగా మారింది. నాయకులు మా యూనియన్ అనే పక్షపాతం పక్కన పెట్టి జర్నలిస్టుల సంక్షేమాల కోసం కలిసి కట్టుగా పోరాడితే ఇంద్ల స్థలాలే కాదు ఎలాంటి సమస్యలున్నా తీర్చే అవకాశం దక్కేదని జర్నలిస్టులు భావిస్తున్నారు.

అర్హులకు సభ్యత్వాల నిరాకరణ...

రాత్రింబవళ్లు శ్రమించే కొందరు నిజమైన పాత్రికేయులకు సభ్యత్వం నిరాకరిస్తూ, సభ్యత్వాల ఊసే ఎత్తకుండా తమ అనుకూలురకు తలుపులు బార్లా తీస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఉన్న కమిటీ తమకు అనుకూలంగా ఉండే వ్యక్తులకోసమే సభ్యత్వాలు పెంచారని ఆరోపణలు చేసిన ప్రస్తుత కాలం చెల్లిన కమిటీ ఇప్పుడు సభ్యత్వాల విషయంలో గత పాలక వర్గాల బాటలోనే అడుగులు వేస్తున్నట్లు అవగతమవుతోంది. ఈ పరిస్థితులను చూస్తే ప్రెస్ క్లబ్ కమిటీల విషయంలో దొందూ దొందే అన్న వాదనలు కూడా బలంగా వినిపిస్తున్నాయి.

వాట్సాప్ గ్రూపులకే పరిమితమైన 'పోరాటాలు'

క్షేత్రస్థాయిలో జర్నలిస్ట్ హక్కుల కోసం అవసరమైతే పోరాటాలు చేయాల్సిన నాయకత్వం, నేడు కేవలం వాట్సాప్ గ్రూపుల్లో మెసేజులు పంపుకోవడానికి పరిమితమైపోతున్నాయి. డిజిటల్ విమర్శలే శరణ్యం అన్నట్టుగా గ్రూపుల్లోనే ఒకరిపై ఒకరు ఆరోపణలు, గ్రూపుల్లోనే సవాళ్లు, గ్రూపుల్లోనే చర్చలు సమాధానంతో ముగుస్తున్నాయే తప్ప ప్రత్యక్ష చర్యలు మాత్రం శూన్యం అన్నట్టుగా ఉంది.

సీనియర్ల ఆవేదన:

అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల ఆలోచనలను, యువ పాత్రికేయుల ఆవేదనను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రెస్ క్లబ్‌కు పట్టిన గ్రహణం విడిచేదెప్పుడు? జర్నలిస్టులకు న్యాయం జరిగేది ఎన్నడు? జర్నలిస్టు సంక్షేమం కోసం పోరాటం చేయని కమిటీలు, ఆధిపత్య పోరులో నలిపేసే యూనియన్లు మనకెందుకు? అనే నిరసన గళాలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రెస్ క్లబ్‌కు పట్టిన ఈ ఆధిపత్య గ్రహణం వీడి, సంక్షేమ పౌర్ణమి వికసించాలంటే కాలం చెల్లిన కమిటీ తక్షణమే తప్పుకోవాలని సభ్యులు కోరుతున్నారు. అలాగే అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ప్రెస్ క్లబ్ సభ్యత్వం కల్పించాలంటున్నారు.

పారదర్శకంగా కొత్త ఎన్నికలు నిర్వహించి, నిజమైన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలంటున్నారు. సంక్షేమాన్ని పక్కనబెట్టి యూనియన్ల ఆధిపత్యమే పరమావధిగా భావిస్తే, పాత్రికేయుల ఆగ్రహ జ్వాలల్లో కాలం చెల్లిన కమిటీలు కాలగర్భంలో కలసిపోక తప్పదనే విధంగా కొందరు జర్నలిస్టులు మనో వేదనతో కూడిన హెచ్చరికలు చర్చలు చేస్తున్నారని తెలుస్తోంది.

ఇప్పటికైనా యూనియన్ నాయకులు, కాలం చెల్లిన కమిటీ వారి వారి కర్తవ్యాన్ని నెరవేర్చి కలం యోధులకు మనుగడను కాపాడాలని వర్కింగ్ జర్నలిస్టులు, సీనియర్ నాయకులు, జర్నలిస్ట్ సంఘాల బాధ్యులు కోరుతున్నారు.

మామ మా(మి)య!

- భూముల విషయం చూసుకో... 'మామ'కు ఎమ్మెల్యే ఆర్డర్?
- కబ్జాలపై బడా రాజకీయ నీడ...
- మామమియా మధ్యవర్తిత్వమా...?
- వెంకటాపూర్ మండలంలో ఎడతెగని కబ్జా కలకలం..
- అక్రమ యవ్వారంలో మామ మియాకు సంబంధం ఏంటి..?
- ఎమ్మెల్యే తలదూర్చడంలో మతలబ్ ఏమిటో?
- 874 ప్రభుత్వ భూమి.. 875 పట్టా భూమి..
- 875 పేరుతో 874 లోకి ఎలా చేరబడ్డారు..?

పీపుల్స్‌డైరీ-వెంకటాపూర్: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో భూముల వ్యవహారం ఇప్పుడు పెద్ద దుమారం రేపుతోంది. మండలంలోని వెల్తుర్లపల్లి, నారాయణగిరిపల్లి గ్రామాల్లో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారంపై పీపుల్స్‌డైరీ పత్రికలో వస్తున్న కథనాలు గత కొద్దిరోజులుగా సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ అక్రమ తంతులో కాలం గడుస్తున్నా కొద్ది ఆసక్తికరమైన విషయాలు బయటకు వస్తున్నాయి. ప్రభుత్వ భూములకు.. మామ మియాకు సంబంధం ఏంటి..? అనే ప్రశ్న ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా మోగుతోంది. ఎమ్మెల్యే మామమియాను "భూముల విషయం చూసుకో" అని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు.

వెలుతుర్లపల్లి, నారాయణగిరి పల్లి పరిధిలోని 874 సర్వే నెంబర్ లోని భూమి ప్రభుత్వ భూమి. రికార్డుల ప్రకారం అది ప్రభుత్వానికి చెందిన భూమి. దానికి మామ మియాకు ఏం సంబంధం..? అతను ఏ హోదాలో ఆ భూమి విషయం చూసుకుంటాడు..? అతనికి అధికారం ఎవరు ఇచ్చారు..? అనే ప్రశ్నలకు ఇప్పటి వరకు సమాధానం లేదు.

875 పట్టా భూమి.. ఆట ఎక్కడ మొదలైంది..?

875 సర్వే నెంబర్ లో పట్టా భూమి ఉంది. ఆ భూమికి సంబంధించిన వారు.. ఎమ్మెల్యేతో మామమియాకు ఎందుకు ఫోన్ చేయిస్తున్నారు..? ప్రైవేట్ భూమి వ్యవహారానికి.. ప్రభుత్వ భూమికి.. మామ మియాకు లింక్ ఏంటి..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆరోపణలు చెబుతున్న ప్రకారం.. 875 పేరుతో.. 874 లోకి చేరబడ్డారు. అంటే పట్టా భూమి పేరు చెప్పి.. ప్రభుత్వ భూమిని కబ్జా చేసే ప్రయత్నం జరిగిందా..? అనే అనుమానం బలంగా వ్యక్తమవుతోంది.

ఎమ్మెల్యేతో మామ మియాతో సంప్రదింపులు ఎందుకు..?

అసలు విషయం ఇక్కడే ఉంది. భూమి ప్రభుత్వానిది అయితే.. దాని గురించి మాట్లాడాల్సింది రెవెన్యూ అధికారులు.. కలెక్టర్.. తహసిల్దార్. కానీ ఎమ్మెల్యేతో.. మామ మియాతో సంప్రదింపులు ఎందుకు జరుగుతున్నాయి..? భూమి విషయంలో మామ మియా పాత్ర ఏంటి..? అధికారికంగా అతనికి ఏ హోదా ఉంది..? లేకపోతే అతని వెనుక ఎవరి అండ ఉంది..? అని ప్రజలు నిలదీస్తున్నారు.

కాల్ రికార్డులో మామ మియాను తిట్టాల్సిన అవసరం ఎవరికి వచ్చింది..?

ఈ వ్యవహారంలో మరో సంచలన అంశం కాల్ రికార్డు. కాల్ రికార్డులో మామ మియాను తిట్టాల్సిన అవసరం ఎవరికి వచ్చింది..? ఎందుకు వచ్చింది..? భూమి విషయంలో ఎవరి మధ్య.. ఏం ఒప్పందం జరిగింది..?



ఎవరు ఎవరిని బెదిరించారు..? అనే ప్రశ్నలు ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ అయ్యాయి.

ఒకవేళ భూమి వ్యవహారం పక్కాగా ఉంటే.. కాల్ రికార్డులు.. బెదిరింపులు.. తిట్లు ఎందుకు వస్తాయి..? అంటే లోపల ఏదో పెద్ద గోల్ మాల్ జరిగిందని ప్రజలు అనుమానిస్తున్నారు.

874 నుంచి 875 కు.. 875 నుంచి 874 కు..!

రికార్డుల్లో 874 ఒకటి.. 875 మరొకటి. కానీ క్షేత్ర స్థాయిలో 875 పేరుతో 874 లోకి చేరబడటం వెనుక పెద్ద కుట్ర ఉందా..? సర్వే నెంబర్లను మార్చి.. హద్దులు మార్చి.. ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా చూపించే ప్రయత్నం జరిగిందా..? అని రైతులు ఆరోపిస్తున్నారు.

రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు..?

ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే.. రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు..? సర్వే చేసి.. హద్దులు తేల్చి.. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత వారిదే. కానీ వారు మౌనంగా ఉండటం వెనుక ఆంతర్యం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మామ మియా ఒత్తిడితోనే అధికారులు వెనక్కి తగ్గారా..? అనే అనుమానం వ్యక్తమవుతోంది.

ప్రజల డిమాండ్ ఒక్కటే...

వెలుతుర్లపల్లి - నారాయణగిరి పల్లి లోని 874, 875 సర్వే నెంబర్లలో పూర్తి రీ-సర్వే చేయండి.. ప్రభుత్వ భూమి ఎంత.. పట్టా భూమి ఎంత.. తేల్చండి.. 875 పేరుతో 874 లోకి ఎవరు.. ఎలా చేరబడ్డారో విచారణ జరపండి.. కాల్ రికార్డులోని నిజాలు బయట పెట్టండి.. ప్రభుత్వ భూమికి మామ మియాకు ఉన్న సంబంధం ఏంటో తేల్చండి అంటూ ఈ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు.



రేగొండ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి, అన్నదానం చేసిన కాంగ్రెస్ నాయకులు

రేగొండ నవంబర్ 9 పీపుల్స్ డైరీ..: రేగొండ : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జన్మదిన వేడుకలను రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పుల్లూరి బాబు రావు,మండల అధ్యక్షుడు పున్నం రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భారీ కేక్ కట్ చేసి మండల కేంద్రంలో అన్నదానం చేశారు. అనంతరం పున్నం రవి మాట్లాడుతూ.. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజల మనిషి అని, నాడు ఏ పదవి లేకుండా 20 సంవత్సరాలు ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ పథకాలను అమలు చేయించడంలో ప్రజల పక్షాన పోరాడాడని, ప్రజల మన్ననలు పొందిన జీఎస్ ఆర్ అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొంది ముఖ్యమంత్రికి నియోజకవర్గ సమస్యలను విన్నవిస్తూ, కోట్ల నిధులను నియోజకవర్గానికి తీసుకోవచ్చి అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నాడన్నారు.రాబోయే రోజుల్లో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో



అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నరాణీ చేస్తున్నారని రానున్న రోజుల్లో నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. గడిచిన మూడు సంవత్సరాలలో అవినీతికి తావు లేకుండా నిజాయితీగా పని చేసిన ఎమ్మెల్యే గా రాష్ట్రంలో నియోజక వర్గాన్ని మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేస్తున్న ప్రజా నాయకుడు గండ్ర సత్తన్న అని కొనియా డారు. ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గుటోజు కిష్టయ్య, ఎన్ ఎస్ ఆర్ సంపత్ రావు,మాజీ అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, ఎర్రబెల్లి రవీందర్ రావు,రేగొండ సర్పంచ్ వారణాసి మౌనిక అజయ్,రేగొండ టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీం దర్ రెడ్డి, మేకల బిక్షపతి, బానోతు రవీందర్, పట్టేం శంకర్, దాసరి నారాయణ రెడ్డి, బండారి దేవేందర్, బోయిని వినోద్, నాగపూరి శ్రీధర్, ముడుతనపల్లి శంకర్, మద్ది శంకర్, గుర్రాల రవి,కొలుగూరి రాజేశ్వర్ రావు,బోట్ల మధుసూదన్, థామస్, ప్రతాప్ రెడ్డి, మైసా బిక్షపతి, రమేష్, పల్నాటి శ్రీనివాస్, బుగులోని జాతర వైర్మెన్ గంగుల రమణారెడ్డి,మాజీ వైర్మన్ వెంకటస్వామి, తిరుపతి,కోటంచ ఆలయ మాజీ వైర్మెన్ ముల్కనూరి బిక్షపతి,నిమ్మల విజేందర్,ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు, జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ, శాఖ అధ్యక్షులు, ఎమ్మెల్యే అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు ఎమ్మెల్యే గండ్ర సత్తన్న ..గోరికొత్త పల్లి లోజన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

కొత్తపల్లి గోరి నవంబర్ 9 పీపుల్స్ డైరీ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూదనబోయిన ఓంప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సూదనబోయిన ఓంప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా సమస్యల



పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమానికి ప్రాధాన్య తనిస్తూ ముందుకు సాగుతు న్నారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాము లవుతూ ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తు న్నారని కొనియాడారు. ఆయన నాయ కత్వంలో భూపాలపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని గండ్ర సత్యనారాయణ రావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఓంప్రకాష్ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, ఎస్ సి సెల్, ఎస్ టి సెల్, బి సి సెల్, మైనారిటీ సెల్ సభ్యులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎం ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి, అన్ని అనుబంధ సంఘాలు, యూనియన్లు, యువజన సంఘం సభ్యులు, బి ఎల్ ఏ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- ఎన్‌హెచ్‌ఎం జేఏసీ జిల్లా ప్రెసిడెంట్ ఇ ల్లందుల రమేష్ ఆధ్వర్యంలో 28వ రోజు నిరవధిక ధర్నా . ఉద్యోగుల హక్కుల సాధన కోసం మరో అడుగు

కరీంనగర్ (పీపుల్స్ డైరీ)10: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయ–ుమైన సమస్యల పరిష్కారం కోసం చీనవీ జోజ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె నేటితో 28వ రోజుకు చేరుకుంది.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిరంతరం కీలక పాత్ర పోషిస్తున్న చీనవీ ఉద్యోగులు తమ హక్కులు, ఉద్యోగ భద్రత, గౌరవప్ర దమైన వేతనాల కోసం ఈ పోరాటాన్ని కొనసాగి స్తున్నాము. కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలు అందించిన చీనవీ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.



మన ప్రధాన డిమాండ్లు:

చీనవీ ఉద్యోగులందరి సేవలను రెగ్యులరైజ్ చేయాలి.ఉ

ద్యోగులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలి. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. పెండింగ్ వేతనాలు, బకాయిలు చెల్లించాలి. ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి. 8% లాయల్టీ బోనస్ చెల్లించాలి. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలి. ఉ ద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పిం చాలి. మన పోరాటం వెనుక ఉన్న ఆశయం ఒక్కటే! ఎన్నో సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖలో అంకితభావం తో పనిచేస్తున్న చీనవీ ఉద్యోగులకు న్యాయం జరగాలి. వారి కుటుంబాలకు భరోసా కలగాలి. ఉద్యోగుల జీవితాల్లో స్థిరత్వం రావాలి. 28 రోజులుగా ఎండను, వానను లెక్కచేయకుండా ఐక్యంగా పోరాడు తున్న ప్రతి ఒక్క చీనవీ ఉద్యోగికి ప్రత్యేక అభినందనలు. మన రాష్ట్ర నాయకత్వం చేస్తున్న కృషికి, జిల్లా నాయకులు మరియు ఉద్యోగుల ఐక్యతకు మనస్ఫూర్తిగా అభినం దనలు. ప్రభుత్వం వెంటనే స్పందించి చీనవీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నాం.

జనగాం లో గౌడ సంఘం నుంచి వ్యక్తి బహిష్కరణ...?

- తాటిచెట్లు ఎక్కకుండా అడ్డుకుంటున్న సంఘ నాయకులు.
- హుస్నాబాద్ ఎక్సైజ్ సిఐ కి బాధితుడి ఫిర్యాదు.

హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) నవంబర్ 9 : గౌడ సంఘం నుండి,కులం నుండి బహిష్కరించి, తాటిచెట్టు ఎక్కకుండా సంఘ నాయకులు అడ్డుకుంటున్నారని న్యాయం చేయాలని కోరుతూ గౌడ కులస్తుడు పూదరి కృష్ణహరి సోమవారం హుస్నాబాద్ లోని ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు చేశాడు. జనగామ గ్రామానికి చెందిన హూదరి కృష్ణహరి (45), తండ్రి వెంకటయ్య, కులం, గౌడ, తనకు జరుగుతున్న అన్యాయంపై విలేకరులతో మాట్లాడుతూ తాను ప్రతిరోజూ జనగామ గ్రామంలోను, మలిచెరువు తండాలోను తాటిచెట్లు ఎక్కుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆయన తెలిపారు. కొన్ని రోజులు తన అత్తగారి ఇల్లు అక్కన్నపేట మండలంలో ఉండటంతో అక్కడి నుండి ఇక్కడికి వచ్చి తాటిచెట్లు ఎక్కుతున్నానని చెప్పారు.

ఫిర్యాదులో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం..!

సంఘంలో ఉండాలంటే రూ.పదివేలు కట్టాలని కులం పెద్ద మనుషులు చెప్పడంతో తాను కుల సంఘానికి డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. ఆ తర్వాత పూదరి సాయవ్వ మా నాయనమ్మ గత అక్టోబర్ 15న మృతి చెందితే, ఆమె దశదినకర్మ రోజున కూడా కులం పెద్ద మనుషులు తన ఇంటికి కులం పెద్ద మనుషులు రాకుండా, తన కులంలో ఎవ్వరూ కృష్ణహరి ఇంటికి వెళ్లవద్దని చెప్పినట్లు ఆరోపించారు.అంతేకాకుండా సంఘంలో ఉండాలంటే రూ.20 వేలు డిమాండ్ చేస్తున్నారని, అట్టి డబ్బులు కడితేనే నిన్ను, నీ కుటుంబాన్ని సంఘంలోకి తీసుకుంటామని కులం పెద్ద మనుషులు చెబుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు గౌడ సంఘం లైసెన్స్ కార్డు నెం: 03201510261010, గౌడ సంఘం =వస్త్ర చీశీ. 972 కలదని, కులం పెద్ద మనుషుల తీరువల్ల గ్రామంలో తన కుటుంబ పరువు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను కులం నుండి బహిష్కరించి, జీవనోపాధి పొందుతున్న తాటిచెట్టు ఎక్కే పనిని అడ్డుకుని, తనను, తన కుటుంబాన్ని మానసికంగా,



మనోవేదనకు గురి చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని,బాధితుడు కృష్ణ హరి ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఆళ్ళపల్లి మండల టి.పి.టి.ఎఫ్. నూతన మండల కమిటీ ఎన్నిక



ఆళ్ళపల్లి నవంబర్ 9(పీపుల్స్ డైరీ) : మండల పరిధిలోని మైలారం పాఠశాలలో టి.పి.టి.ఎఫ్. సభ్యులం దరూ పాల్గొని నూతన మండల కమిటీ ఎన్నికను విజయవంతం చేశారు. ఈ ఎన్నికల్లో నూతన మండల అధ్యక్షు లుగా బి. భోజ్యా, ప్రధాన కార్యదర్శిగా కె. వసంతరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా జి. కిషన్, జె. రాంబాబు (జిల్లా ప్రధాన కార్యదర్శి) వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి అతిథు లుగా కె. వెంకటేశ్వర్లు, జి. సమ్మయ్య పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్య క్రమంలో జి. కుమార్ రాజా, రమేష్ , రామయ్య ,రామకృష్ణ సంపత్ ,శీను, చిన్న ,నీలావతి ,స్వరూప ,పూర్ణ, కోటేశ్వరమ్మ ,వెంకటేశ్వర్లు ,నెహ్రూ ,తులసి రామ్ లక్ష్మీనా రాయణ ,నాగేశ్వరావు, మోహన్ ,తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు, సంఘ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

ట్రాక్టర్-కారు ఢీకొని తండ్రి, కూతురు మృతి

పందిళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం.. మరో ముగ్గురికి గాయాలు



హుస్నాబాద్: టౌన్: (పీపుల్స్ డైరీ) నవంబర్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిళ్ల గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్, కారు ఢీకొన్న ఘటనలో తండ్రి, ఏడేళ్ల కూతురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదంలో కరీం నగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండా పూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి శ్రీకాంత్ (35), ఆయన కుమార్తె మహిరి (7) మృతి చెందినట్లు గుర్తించారు. హైదరాబాద్ నుంచి స్వగ్రామం కొండాపూర్‌కు కారులో వస్తుండగా పందిళ్ల సమీపంలో ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.ఈ ఘటనలో గాయపడిన మరో ముగ్గురిని స్థానికులు హుటాహుటిన హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనతో కొండాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కారేపల్లి నూతన ఎస్సైగా వి. రమేష్ బాధ్యతల స్వీకరణ

శాంతిభద్రతల పరిరక్షణే ప్రథమ కర్తవ్యం-అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం



సింగరేణి (కారేపల్లి), నవంబర్ 10 (పీపుల్స్ డైరీ): కారేపల్లి మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా వి. రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన బైరు గోపి ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, అక్కడ ఎస్సైగా పనిచేస్తున్న వి. రమేష్ బదిలీపై కారేపల్లికి వచ్చి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై వి. రమేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడటమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ప్రజల రక్షణ, భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటివారినైనా ఉ పేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పోలీసులకు ప్రజలు సహకరించినప్పుడే సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని అన్నారు. మండల ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సమన్వయంతో ఉంటూ పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రతిజ్ఞ దివస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

విద్యార్థుల సమస్యలు,హక్కుల సాధన కోసం పోరాటం.



(పీపుల్స్ డైరీ): ఈనెల 23 నవంబర్ 2026న స్వేరో స్టూడెంట్స్ యూనియన్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రతిజ్ఞ దివస్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను స్వేరోస్ రాష్ట్ర నాయకులు ఎర్ర రాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎర్ర రాజు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ, విద్యార్థుల హక్కుల సాధన కోసం స్వేరో స్టూడెంట్స్ యూనియన్ విద్యార్థి విభాగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం యూనియన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ సీనియర్ నాయకులు శనిగారపు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, ప్రోగ్రాం కన్వీనర్ ఎల్తూరి సాయికుమార్, కో–కన్వీనర్లు శివకుమార్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో వైభవంగా చండీ హోమం

అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం



భీమదేవరపల్లి, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో అమావాస్యను పురస్కరించుకొని సోమవారం చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, లోకకల్యాణం, సకల జనుల శ్రేయస్సు కోసం చండీ హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు,భక్తులు,గ్రామ ప్రజలు,అర్చకులు,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
వరంగల్
మంగళవారం, 10 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 230
4

పట్టా పాసుబుక్ ఇప్పించాలని ప్రజావాణిలో వృద్ధురాలి ఫిర్యాదు



హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) నవంబర్ 9 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి గ్రామానికి చెందిన ఆవుదూత ఆలియాస్ పెట్టుగడి బాలవ్వ భర్త భూమయ్య అను వృద్ధురాలు తనకు సంబంధించిన గౌరవెల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 261సిలో నాలుగున్నర గుంటల భూమిని తన పేరున పట్టా చేసి పాసుబుక్ ఇవ్వడం లేదని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని సిద్దిపేట జిల్లా జిల్లా కలెక్టర్ కి సోమవారం రోజున ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా బాలవ్వ మాట్లాడుతూ తన పేరున ఉన్న నాలుగున్నర గంటల భూమిని తనకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని కోరుతూ కోర్టు డిక్లరేషన్ జడ్జిమెంట్ కూడా వచ్చిందని అయిన అధికారులు గత కొన్ని నెలలుగా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని దింతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, మనోవేదనకు గురవుతున్నానని వృద్ధురాలు తెలిపింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు సంబంధించిన భూమి యొక్క పట్టా పాస్ బుక్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ని వృద్ధురాలు బాలవ్వ కోరుతుంది.


కొత్త మల్లారెడ్డిని పరామర్శించిన మంత్రి పొన్నం



సైదాపూర్ నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : సైదాపూర్ మండలం వెంకెపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మల్లారెడ్డి నివాసానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లారు. ఈ సందర్భంగా కొత్త మల్లారెడ్డిని ఆప్యాయంగా పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి సీనియర్ నాయకులు ఉండారు శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కిష్టయ్య సర్పంచి సునీత రవీందర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఆయన వెంట ఉన్నారు

ఏళ్లు గడుస్తున్న పరిష్కారం కానీ గిరిజనుల సమస్యలు...

ప్రజావాణిలో మాజీ సర్పంచ్ బిక్య నాయక్ పిర్యాదు..



రేగొండ నవంబర్ 9 పీపుల్స్ డైరీ: రేగొండ మండలం రామన్న గూడెం తండాలో గిరిజనుల సమస్యలు నాలుగేళ్లుగా పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఎస్టీ గిరివికాసం పథకం కింద 18 నుంచి 20 బోర్లు వేసిన మోటార్లు ఏర్పాటు చేయలేదు విద్యుత్ అనుమతులు ఇచ్చిన కనెక్షన్లు రావడం లేదని రామన్న గూడెం (ఆర్ జి) తండా మాజీ సర్పంచ్ బిక్య నాయక్ అవేదన వ్యక్తం చేశారు. మరో వైపు మొరంచపల్లి వరదల సమయంలో దెబ్బతిన్న బి టి రోడ్డుకు రూ. 3 లక్షలు అప్పు చేసి మరమ్మతులు చేయించిన మూడేళ్లుగా బిల్లులు రావడం లేదని తన భార్య నగలు తాకట్టు పెట్టి పనులు చేయించమని తెలిపారు. సోమవారంభూపలపల్లి కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో పిర్యాదు చేయగా అదనపు కలెక్టర్ తనను అవమానించారని ఆరోపించారు. బోర్లకు మోటార్లకు విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు..

హైదరాబాద్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి ఆత్మహత్య.. ప్రిన్సిపల్, లెక్చరర్ అరెస్ట్!

ఎస్ఆర్ నగర్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి భానుప్రసాద్ రెడ్డి ఆత్మహత్య

ఫోన్ ఇవ్వకుండా వేధించారని విద్యార్థి బలవన్మరణం



హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్ పరిధిలో చోటుచేసుకున్న హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి ఆత్మహత్య కేసులో పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. విద్యార్థిని ఆత్మహత్యకు పురిగొల్పారన్న ఆరోపణలపై బల్కంపేటలోని అమృత హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్ భాస్కర్‌లను ఎస్ఆర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లికి చెందిన కట్టా భాను ప్రసాద్ రెడ్డి (20) నగరంలో హోటల్ మేనేజ్‌మెంట్ సెకండియర్ చదువుతూనే, ఖర్చుల కోసం పార్ట్‌టైమ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. వారం రోజుల క్రితం ఓ మహిళా లెక్చరర్ ఫొటోను ఏఐ టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి తోటి విద్యార్థికి పంపడంతో వివాదం మొదలైంది. ఈ విషయం తెలుసుకున్న లెక్చరర్ విద్యార్థి మొబైల్ ఫోన్‌ను లాక్కుని ప్రిన్సిపల్‌కు అప్పగించారు. తాను చేసిన తప్పుకు పశ్చాత్తాపపడుతూ భానుప్రసాద్ క్షమాపణ కోరాడు. అతని సోదరుడు ప్రవీణ్ రెడ్డి కూడా కళాశాలకు వచ్చి క్షమించాలని ప్రాధేయపడ్డారు. అయినప్పటికీ ఫోన్ తిరిగి ఇవ్వకుండా వారం రోజులుగా వేధించారని తోటి విద్యార్థులు, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. డెలివరీ పనికి ఫోన్ అత్యవసరం కావడం, కాలేజీలో అవమానం జరగడంతో తీవ్ర మనస్తాపానికి గురైన భానుప్రసాద్ శుక్రవారం రాత్రి తన గదిలో ఉరివేసుకుని తనువు చాలించాడు. తప్పును అంగీకరించి క్షమాపణ చెప్పినా ఫోన్ ఇవ్వకుండా వేధించడమే ఈ దారుణానికి కారణమని తోటి విద్యార్థులు ఆరోపించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ప్రిన్సిపల్, మరో లెక్చరర్ భాస్కర్ ను అదుపులోకి తీసుకున్నారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

సైదాపూర్ లోఆర్టిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- డిపిఓ కు ఎంపీడీవోకు శాలువాతో ఘనంగా సన్మానం
- ఆర్టిఐ నాయకులు కుమారస్వామి నాగార్జున



సైదాపూర్ నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సైదాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నవంబర్ 9న నిర్వహించనున్న ఆర్టిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి జిల్లా పంచాయతీ అధికారి వి జగదీశ్వర్ ఎంపీడీవో భూక్య యాదగిరి నాయక్ ను శాలువతో ఘనంగా సన్మానించిన ఆర్టిఐ నాయకులు సోమవారం జరిగిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ బండ నరేందర్. నియోజకవర్గ అధ్యక్షుడు తిరగమల్ల నాగార్జున ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణలో మొక్క నాటినారు ఈ కార్యక్రమం సైదాపూర్ మండల కేంద్రంలో సమాచార చట్టం హక్కు అధ్యక్షులు చింత కుమారస్వామి మాట్లాడుతూ అవగాహన సదస్సులో సమాచార హక్కు చట్టం ప్రాధాన్యత ప్రజలకు అందుబాటులో ఉన్న హక్కు ఆర్టిఐ చట్టం ద్వారా సమాచారాన్ని పొందే విధానంపై అవగాహన కల్పించినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హుజు రాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు తిరగమాళ్ళ నాగార్జున. శంకరపట్నం అధ్యక్షులు కృష్ణ రాజపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు రవి. గొడిశాల గ్రామ శాఖ అధ్యక్షులు రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి గరిగ సంపత్ ఎర్ర రాజు మాడుగుల రాజు రవీందర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేగొండలో వరుస ప్రమాదాలు..నెత్తురోడిన రోడ్లు

పండగ పూట ప్రమాదాలు..



రేగొండ నవంబర్ 9 పీపుల్స్ డైరీ.. రేగొండ మండలంలో వివిధ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం చెందగా.. పలువురు గాయపడ్డారు. వేరు వేరు ఘటనలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మొత్తం ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.



మితిమీరిన వేగం, మద్యం తాగి వాహనం నడపడం ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. శనివారం సాయంత్రం రేగొండ మండలం బాగిర్తి పేట క్రాస్ వద్ద ఆగిఉన్న లారి నీ వెనక నుంచి ఆటో డీ కొట్టిన ఘటనలో భువనగిరి జిల్లా కు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు.అదే సమయంలో బాగిర్తి పేట స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రయాణికులను దింపుతున్న క్రమంలో వెనకాల నుండి వచ్చిన కారు ఆగి ఉంది కారు వెనకాల నుంచి వచ్చిన లారీ అదుపు తప్పి కారును డీ కొని ఆర్టీసీ బస్సును వెనకాల డీ కొట్టగా ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. శుక్రవారం సాయంత్రం ద్వి చక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన ఘటనలో గోరి కొత్తపల్లి మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన వెక్తి మృతి చెందారు,అదే రోజు మొరంచ పల్లి గ్రామానికి చెందిన వెక్తి రేగొండ నుండి గోరి కొత్తపల్లి వైపు వెళుతున్న క్రమంలో రేగొండ జగ్గయ్య పేట మధ్య క్రాస్ వద్ద కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది అందులో డ్రైవర్ ఒక్కరే ఉండటం వల్ల ప్రమాదం కాస్త తప్పింది.అదే రోజు దుంపిల్ల పల్లి గ్రామానికి చెందిన వెక్తి పరకాల నుండి దుంపిల్ల పల్లి కి వెళుతున్న క్రమంలో ఎదురుగా వచ్చిన లారీ ఢీ కొట్టిన ఘటనలో గాయాలు అయ్యాయి.. అలా శుక్రవారం సాయంత్రం ఒకే రోజు నాలుగు నుండి ఐదు రోడ్డు ప్రమాదాలు జరగడం రేగొండ మండల ప్రజలలో కాస్త భయాందోళన రేకెత్తోంది. భూపాలపల్లి నుండి పరకాల వరకు నేషనల్ హైవే కావడం అందులో ఇసుక లారీలు అధికంగా రావడం, ప్రయాణికులు మద్యం మత్తులో ఉండటం కారణమా పోలీసులు,జిల్లా అధికా రులు నాయకులు ఎంతో మంది హెచ్చరిస్తున్న ప్రమా దాలు జరగడం పట్ల ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.కాగా హైవే రోడ్డు పై ప్రధాన గ్రామల బస్సు స్టేజీల వద్ద స్పీడ్ బ్రేకర్లు,రేడియం స్టిక్కర్లు,బారి కేడ్లు,ఏర్పాటు చేయాలని కోరుతున్నారు..

ప్రజా యుద్ధనౌక ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి కావాలి

- గద్దర్ పాటకు నిలువెత్తు రూపం.. జమ్మికుంటలో విగ్రహ ప్రతిష్ఠాపనకు శ్రీకారం!
- ఐక్యంగా ముందుకు సాగుదాం -- సన్నాహక సమావేశంలో వక్తల పిలుపు



జమ్మికుంట నవంబర్ 09పీపుల్స్ డైరీ : జమ్మికుంట: ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో జమ్మికుంటలో ఆయన విగ్రహ ప్రతిష్ఠాపనకు సన్నాహాలు ప్రారంభ మయ్యాయి. ఈ మేరకు ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం జమ్మికుంటలోని సహచర పిల్లల హాస్పిటల్ రెండో అంతస్తులో సన్నాహక సమావేశం నిర్వహించారు. ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. విగ్రహ స్థాపనకు అనువైన స్థలం ఎంపిక, అవసరమైన ఏర్పాట్లు, తదుపరి కార్యాచరణపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ.. గద్దర్ కేవలం ప్రజా గాయకుడే కాకుండా అణగారిన వర్గాల గొంతుకగా, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. తన ఆటపాటలతో ప్రజల్లో చైతన్యం నింపుతూ, పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను సమాజం దృష్టికి తీసుకెళ్లారని గుర్తుచేశారు. ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్ సేవలను, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జమ్మికుంటలో గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టడం ద్వారా ఆయన ఆశయాలు, ప్రజా పోరాట స్ఫూర్తిని చిరస్థాయిగా నిలిపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజా సంఘాలు, కళా కారులు, సాహిత్య అభిమానులు, ప్రజాస్వామిక వాదులు, గద్దర్ అభిమానులు పార్టీ లకతీతంగా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, తెలంగాణ వర్కర్స్ హమాలి యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం, బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు), డీటీఎఫ్ నాయకులు ఆవాల నరహరి, వేణు, బీసీ సంఘం నాయకులు దెబ్బట రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసాల రామస్వామి, టీఆర్ఎస్ నాయకురాలు ఆకినపల్లి శిరీష ప్రవీణ్, వల్లభాపూర్ సర్పంచ్ అందె కుమార్, ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మారముల్ల ఆనందం, కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ గొల్లపల్లి శ్రీకాంత్, చల్లూరు మాజీ ఎంపీటీసీ, ప్రముఖ కళాకారుడు తాండ్ర శంకర్, ప్రముఖ గాయకులు మిట్టపల్లి బాలు, మంద జగన్, దాసరపు సమ్మయ్య, దాసరపు రాజు, కాశి, శివకుమార్, సంపత్ కుమార్, పల్లవి స్టూడియో అధినేత మారముల్ల ప్రభు, కాంగ్రెస్ నాయకులు మారేపల్లి అజయ్, జర్నలిస్టులు కుమార్ యాదవ్, మహమ్మద్ నజీరుద్దీన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాల్లోనే పూర్తి వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణపై మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష
- ప్రతి జిల్లాలో డీసీహెచ్ఎస్ కార్యాలయాల ఏర్పాటుపై విస్తృత కసరత్తు
- కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- మంత్రి దామోదర రాజనర్సింహ

తెలంగాణలో సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది. ప్రజలు చిన్న సమస్యలకు కూడా రాజధాని హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం లేకుండా, జిల్లాల్లోనే కార్పొరేట్ స్థాయి పూర్తి వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల్లో సేవల నాణ్యత, పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) కార్యాలయాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనపై అధికారులతో చర్చించారు. రాష్ట్ర స్థాయి డైరెక్టరేట్ నుంచి జిల్లా స్థాయి వరకు స్పష్టమైన పాలనా బాధ్యతలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్సీ), ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దామోదర రాజనర్సింహ ఆదేశించారు. రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మౌలిక వసతుల లోపాలు, సిబ్బంది కొరత వంటి సమస్యలను జిల్లా స్థాయిలోనే ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని సూచించారు. వైద్య సేవల విస్తరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,616 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకాలతో పాటు అవసరమైన నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ల నియామక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు నాణ్యమైన చికిత్సను చేరువ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.



పీపుల్స్‌డైరీ

వరంగల్

మంగళవారం, 10 నవంబర్ 2026

సంపుటి : 18, సంచిక : 228

వెలుగుల పండుగలో చీకట్లు

- దీపావళి బాణసంచా ప్రమాదాలు...
- హైదరాబాద్‌లో కంటి ఆస్పత్రులకు క్యూ
- సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి 32 మంది బాధితులు
- ఒకరికి చూపు కోల్పోయే పరిస్థితి!?

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్‌లో దీపావళి బాణసంచా సంబరాలు కొందరి కుటుంబాల్లో విషాదాన్ని నింపాయి. టపాసులు కాల్చే క్రమంలో జరిగిన ప్రమాదాల కారణంగా పలువురు కంటి గాయాలపాలయ్యారు. మెహిదీపట్నంలోని ప్రభుత్వ సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి ఇప్పటివరకు ఏకంగా 32 మంది బాధితులు చికిత్స కోసం వచ్చినట్లు ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. బాణసంచా పేలుళ్ల కారణంగా కంటికి గాయాలు కావడం, టపాసుల నుంచి వెలువడిన నిప్పురవ్వలు కళ్లలో పడటం వంటి కారణాలతో బాధితులు ఆసుపత్రిని ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

ఆసుపత్రికి వచ్చిన మొత్తం 32 మందిలో ఆరుగురి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్యులు ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుని చికిత్స అందిస్తున్నారు. మిగిలిన 26 మందికి అవసరమైన మందులు అందించి, తదుపరి పరీక్షలు, చికిత్స కోసం తిరిగి రావాలని సూచించారు. ఆసుపత్రిలో చేరిన ఆరుగురిలో నలుగురు చిన్నారులు, ఇద్దరు పెద్దలు ఉన్నారు. వీరిలో ఒకరు బాణసంచా ప్రమాదం కారణంగా కుడి కంటిచూపును పూర్తిగా కోల్పోయినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మిగిలిన బాధితులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కంటికి తగిలే చిన్నపాటి నిప్పురవ్వ కూడా తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చని ఈ ఘటనలు మరోసారి హెచ్చరిస్తున్నాయి.

వారాంతంలో దీపావళి వేడుకలు జరగనున్న నేపథ్యంలో మరింత మంది కంటి గాయాలతో ఆసుపత్రికి వచ్చే అవకాశం ఉందని వైద్యులు అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగా బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు ఆర్ఎంఓ తెలిపారు.

ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు పలు కీలక సూచనలు చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని సూచిస్తున్నారు. రాకెట్లు, చిచ్చుబుడ్లు, భూచక్రాలు వంటి టపాసులను ముఖానికి దగ్గరగా కాల్చకూడదని, పేలని టపాసుల వద్దకు వెంటనే వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. చేతిలో టపాసులు కాల్చడం, ఇతర ప్రమాదకర విన్యాసాలు చేయడం వంటి సాహసాలకు యువత దూరంగా ఉండాలని చెబుతున్నారు.

టపాసుల నిప్పురవ్వలు కంటిలో పడితే కంటిని రుద్దడం, ఒత్తిడి చేయడం లేదా సొంతంగా మందులు, చిట్కాలు ప్రయోగించడం చేయకూడదు. వెంటనే సమీపంలోని కంటి వైద్యుడిని లేదా అత్యవసర వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని చెబుతున్నారు. కంటికి గాయం అయినప్పుడు ఆలస్యం చేయకుండా చికిత్స తీసుకోవడం ఎంతో ముఖ్యమని.. కాసేపటి వినోదం కోసం జీవితాంతం చూపును కోల్పోయే ప్రమాదాన్ని కొనితెచ్చుకోవద్దని వైద్యులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.



కలెక్టర్‌కు జైలు శిక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసుకు ప్రధాన కారణం. గతంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా తమ భూములకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు. అయితే అదే ప్రాంతంలోని కొన్ని పక్క ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించినప్పటికీ.. తమ భూముల విషయంలో మాత్రం అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వారు కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై బాధితులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు 2025 ఆగస్టులో కీలక ఆదేశాలు జారీ చేసింది. బాధితులు సమర్పించిన వినతిని పరిశీలించి 60 రోజుల్లో తగిన నిర్ణయం తీసుకోవాలని అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది.

అయితే గడువు ముగిసినా రంగారెడ్డి కలెక్టర్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో బాధితులు గతేడాది అక్టోబర్ 15వ తేదీన కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ దాఖలైన తర్వాతే అధికారులు కదిలారు. బాధితులకు నోటీసులు జారీ చేసి.. ఈ ఏడాది ఫిబ్రవరి 26వ తేదీన వారి వినతిని తిరస్కరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అనంతరం కోర్టు మరోసారి పునఃపరిశీలించాలని ఆదేశించినప్పటికీ.. ఈ ఏడాది జులై 8వ తేదీన మరోసారి తిరస్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిన సమయంలో స్పందించకుండా.. ధిక్కరణ పిటిషన్ దాఖలైన తర్వాత మాత్రమే ప్రక్రియ చేపట్టడాన్ని ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది.

రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ), తహసీల్దార్ నుంచి నివేదికలు తెప్పించుకున్నామని.. బాధితులతో విచారణ కూడా నిర్వహించామని కలెక్టర్ హైకోర్టుకు ఇచ్చిన వివరణలో పేర్కొన్నారు. అయితే కోర్టు పరిశీలించిన రికార్డుల్లో ఇందుకు సంబంధించిన వివరాలు సరిపోలలేదు. ఈ ఏడాది ఫిబ్రవరి 21వ తేదీన జరిగిన విచారణకు సంబంధించిన పత్రాల్లో ఆర్డీఓ, తహసీల్దార్, అధీకృత అధికారి సంతకాల కోసం కేటాయించిన చోట్ల ఖాళీగా ఉన్నట్లు ధర్మాసనం గుర్తించింది. అఫిడవిట్‌లో పేర్కొన్న వివరాలకు రికార్డుల్లో ఆధారాలు లేకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కలెక్టర్ కౌంటర్ అఫిడవిట్‌లోని ఓ ప్రకటనను స్పష్టంగా తప్పుదోవ పట్టించే విధంగా ఉందని వ్యాఖ్యానించింది.

హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కలెక్టర్ నాలుగు వారాల గడువులో అప్పీల్ దాఖలు చేస్తారా.. ఉన్నత న్యాయస్థానం నుంచి శిక్షపై మరింత ఉపశమనం లభిస్తుందా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న వివాదాస్పద భూముల విషయంలో అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వ అధికారులైనా న్యాయస్థానం ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలనే అంశాన్ని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది.

బాలలు సత్ప్రవర్తనలో ఉత్తమ పౌరులుగా ఎదగాలి

చట్టం ప్రతి ఒక్కరికీ సమానమైన రక్షణను కల్పిస్తుంది...



పీపుల్స్‌డైరీ-వరంగల్ : జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ప్రభుత్వ బాలుర పరిశీలక గృహంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి-న్యాయమూర్తి ప్రతీక్ సిహోగ్ గృహంలోని బాలలచే కేక్ కట్ చేపించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా హోమ్‌లో ఉన్న బాలలకు న్యాయ విజ్ఞానం, వారి హక్కులపై విస్తృత అవగాహన సదస్సు కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.సురేష్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.రజిని పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ప్రతీక్ సిహోగ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ చట్టం సమానమైన అవకాశాలను, రక్షణను కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక, సామాజిక కారణాల వల్ల ఎవరూ కూడా న్యాయానికి దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఉచిత న్యాయ సహాయ సేవలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ముఖ్యంగా హోమ్‌లో ఉన్న బాలలు తమ తప్పులను సరిదిద్దుకుని, చట్టాలపై అవగాహన పెంచుకుని భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

అనంతరం చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.సురేష్ మాట్లాడుతూ, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా అర్హులైన ప్రతి నిరుపేదకు, ముఖ్యంగా జేజే యాక్ట్ (చిన్న పిల్లల న్యాయ చట్టం) పరిధిలోకి వచ్చే బాలలకు ఉచితంగా లీగల్ కౌన్సిల్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఖర్చు లేకుండా కోర్టులలో ఉచిత న్యాయవాది సహాయం పొందేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.రజిని మాట్లాడుతూ, బాలల సంక్షేమం, మహిళల చట్టపరమైన రక్షణల గురించి వివరించారు. హోమ్‌లోని బాలలు నిరాశకు లోనుకాకుండా, చదువుపై మరియు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. చట్టపరమైన సమస్యలు ఉన్నప్పుడు ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లను ఎలా ఉపయోగించుకోవాలో బాలలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో హోమ్ సూపరింటెండెంట్ శ్రీదేవి, సిబ్బంది, మరియు బాలలు పాల్గొన్నారు.

ఏపీ కూటమికి ప్రజల సంపూర్ణ మద్దతు..

- ఘన విజయం ప్రజా తీర్పుకు నిదర్శనం
- గెలిచిన ప్రజాప్రతినిధులకు దమ్మపేట మండల టీడీపీ నాయకుల అభినందనలు...

దమ్మపేట, నవంబర్ 09 (పీపుల్స్ డైరీ) : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు మరోసారి పట్టం కట్టారని, మున్సిపల్ ఎన్నికల్లో చూపిన ఆదరణనే జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లోనూ కొనసాగిస్తూ కూటమికి ఘన విజయాన్ని అందించారని దమ్మపేట మండల తెలుగు దేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూటమిపై ఉంచిన విశ్వాసం, ప్రభుత్వానికి అందించిన సంపూర్ణ మద్దతు ఈ విజయంతో మరోసారి స్పష్టమైందని వారు అభిప్రాయ పడ్డారు. ప్రజల ఆశీస్సులతో విజయం సాధించిన నగర మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలకు దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ తరఫున హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

సోమవారం ఉదయం దమ్మపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి సాధించిన విజయాలు ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ, ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతి ప్రజాప్రతినిధి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

కూటమికి ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ ఓటర్లకు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విజయం కూటమి నాయకులు, కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల టీడీపీ అధ్యక్షులు ఎండీ వలీపాషా, సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ, నాయుడు వీరాస్వామి, బొల్లా మోహన్ రావు, పారుపల్లి భద్రం, భోగి సత్యం, చిర్ర ధర్మారావు, నాయుడు సుబ్బారావు, పానుగంటి రామారావు, అల్లాడి అప్పారావు, ఓకే కుమారి, చక్రపు ప్రసాదు, బాబురావు, కృష్ణమూర్తి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



విషగాలితో విలవిల

(మొదటి పేజీ తరువాయి)

అలాగే పీఎం 10 సురక్షిత పరిమితి 100 మైక్రోగ్రాములు కాగా.. 326 మైక్రోగ్రాములుగా నమోదైంది. ఈ స్థాయిలో సూక్ష్మ ధూళి కణాలు గాలిలో ఉండటం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రాంతాల వారీగా పరిశీలిస్తే డిఫెన్స్ కాలనీలో ఏకంగా 685 ఏక్యూఐ నమోదైంది. శేరిలింగంపల్లిలో 666, మణికొండలో 602, యాంబియన్స్ ఫోర్ట్‌లో 596, ఎన్‌బీటీ నగర్‌లో 582గా కాలుష్య సూచీ నమోదైంది. ముఖ్యంగా ఐటీ సంస్థలు, భారీ నిర్మాణాలు, నిరంతర వాహన రాకపోకలు ఎక్కువగా ఉండే పశ్చిమ హైదరాబాద్ ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ట్రాఫిక్ రద్దీ, నిర్మాణ కార్యకలాపాల నుంచి వెలువడే దుమ్ము, వాహనాల పొగ, పారిశ్రామిక ఉద్గారాలు గాలి నాణ్యతపై ప్రభావం చూపే ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు.



వాయు కాలుష్యం పెరగడంతో ఆస్తమా, బ్రాంకైటిస్, ఇతర శ్వాసకోశ సమస్యలున్నవారికి ఇబ్బందులు పెరిగే అవకాశం ఉంది. దగ్గు, గొంతులో మంట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కళ్ల మంట వంటి లక్షణాలు కనిపించవచ్చు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, గుండె మరియు ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నవారు అప్రమత్తంగా ఉండాలి. కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయాల్లో బయటకు వెళ్లడం, రోడ్లపై వ్యాయామాలు చేయడం తగ్గించాలని వైద్యులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే బాగా సరిపోయే మాస్క్ ధరించడం మంచిది.

నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్య, నిర్మాణ రంగ కార్యకలాపాలు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్ము వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. రోడ్లను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టడం, వాహన ఉద్గారాల తనిఖీలు ముమ్మరం చేయడం వంటి చర్యలు కీలకం. హైదరాబాద్ గాలి నాణ్యత మరింత దిగజారకుండా తక్షణ చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

అసైన్డ్ భూముల కబ్జా.. దొంగ పట్టాలతో లబ్ధి..!

- జవహర్ నగర్ శివారులో 368, 341, 441 సర్వే నంబర్లలో 50 ఎకరాల కబ్జా
- బినామీ పేర్లతో పట్టాలు, రైతుబంధు, బ్యాంకు లోన్లు
- చర్యలు చేపట్టాలని గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేసిన భేతి సతీష్

పీపుల్స్‌డైరీ-వెంకటాపూర్ : వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామ శివారులో గల 368, 341, 441 సర్వే నంబర్లలోని అసైన్డ్ భూమిని ములుగు మండలం జంగాలపల్లికి చెందిన ఓ వ్యక్తి గత కొన్నేళ్ల క్రితం సుమారు 50 ఎకరాల వరకు కబ్జా చేసి దొంగ పట్టాలు పొందాడని వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బేతి సతీష్ యాదవ్ ఆరోపించాడు. ఈ మేరకు ఆయన సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఆయన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడారు. అసైన్డ్ భూముల కబ్జా వ్యవహారంపై



అప్పట్లో పలు వార్తా కథనాలు రావడంతో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ వాకాటి కరుణ స్పందించి, జవహర్ నగర్ భూములపై పరిశీలన చేపట్టినట్లు తెలిపారు . ఆ విచారణలో అసలు విషయం వెలుగులోకి రావటం తో సదరు వ్యక్తి ఆక్రమించిన భూమి లో నుండి అతని పేరు మీద ఉన్న కొంత భూమిని అప్పట్లోనే అధికారులు స్వాధీనం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.అయినప్పటికీ మిగతా 45 ఎకరాల భూమిని అతగాడు తన కుటుంబ సభ్యులు, బంధువుల పేరు మీద దొంగ పట్టాలు పొంది ఉన్నాడని ఆయన ఆరోపించారు .అట్టి భూమిపై రైతుబంధు తీసుకోవడంతో పాటు, బ్యాంకుల్లో పాస్ బుక్స్ తాకట్టు పెట్టి లోన్ సైతం పొందినట్లు ఆయన తెలిపారు.అక్రమంగా పట్టాలు చేసుకుని అసైన్డ్ భూమితో లబ్ధి పొందుతున్న సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలోని గ్రీవెన్స్ లో వినతి పత్రం అందించినట్లు ఆయన తెలిపారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సదరు సర్వే నంబర్లలో విచారణ చేపట్టి, అసైన్డ్ భూమిని కబ్జా చేసుకుని లబ్ధి పొందుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవడంతో పాటు, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అధికారులను కోరారు.ఏది ఏమైనప్పటికి ఈ సారైనా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బినామీ పట్టాలను రద్దు చేసి, అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకుంటారా, లేక కాలయాపన చేస్తారా అనేది వేచి చూడాల్సిందేనని పలువురు చర్చించుకుంటున్నారు.

క్యాన్సర్ బాధితులకు బిగ్ రిలీఫ్

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. తయారీదారులు స్టాకిస్టులు లేదా డిస్ట్రిబ్యూటర్లకు ఇచ్చే అసలు ధరకు మార్చి 2026 నాటి డిస్ట్రిబ్యూటర్ ధరను ప్రాతిపదికగా తీసుకుంటారు. తయారీదారు ఛార్జ్ చేసే ధరకు గరిష్ఠంగా 30 శాతం ట్రేడ్ మార్జిన్ పరిమితి, వర్తించే జీఎస్టీ మాత్రమే కలిపి తుది గరిష్ఠ చిల్లర ధరను నిర్ణయించాలి. ఉదాహరణకు.. తయారీ సంస్థ ఒక ఔషధాన్ని డిస్ట్రిబ్యూటర్‌కు రూ.70కి విక్రయిస్తూ, మార్కెట్‌లో దాని పాత ఎమ్మార్పీ రూ.300గా ఉంటే.. తాజా నిబంధనల ప్రకారం వర్తించే పన్నులతో కలిపి దాని ధర గణనీయంగా తగ్గి రూ.100 స్థాయికి దిగివస్తుంది. ప్రస్తుత ఎమ్మార్పీ కంటే కొత్తగా లెక్కించిన ధర తక్కువగా ఉంటే తప్పనిసరిగా తగ్గించిన రేటుకే అమ్మాలి. ఒకవేళ పాత ధర కొత్త లెక్కల కన్నా తక్కువగా ఉంటే ఆ పాత ధరే కొనసాగుతుంది.

లిస్టులో కీలకమైన లైఫ్ సేవింగ్ డ్రగ్స్

వివిధ రకాల క్యాన్సర్లకు చికిత్స అందించే అత్యంత ఖరీదైన, పేటెంటెడ్ ఔషధాలను కూడా ఈ ధరల తగ్గింపు పరిధిలోకి తెచ్చారు. పెంబ్రోలిజుమాబ్, నివోలుమాబ్, ఒసిమెర్టినిబ్, పాల్బోసిక్లిబ్, అబెమాసిక్లిబ్ వంటి కీలక మందులు ఇందులో ఉన్నాయి. ఈ ఔషధాలకు సంబంధించిన అన్ని వేరియంట్లు, డోసేజ్ ఫార్ములాలు, కాంబినేషన్లకు ఈ కొత్త నిబంధనలు వర్తిస్తాయి. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి ఈ జాబితాను నిరంతరం సమీక్షిస్తామని ఎన్‌పీపీఏ స్పష్టం చేసింది.

వృద్ధుడి ప్రాణం కాపాడిన ఎస్డీఆర్ఎఫ్ 4వ బెటాలియన్ కానిస్టేబుల్

- కమాండెంట్, ఉన్నతాధికారుల అభినందనలు

పీపుల్స్‌డైరీ-వరంగల్ : వరంగల్ చింతల్ బ్రిడ్జి సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఒక 60 ఏండ్ల వృద్ధుడిని ఎస్డిఆర్ఎఫ్ 4వ బెటాలియన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ పి.విజయ్ సకాలంలో ప్రథమ చికిత్స అందించి, ప్రాణాపాయం నుండి తప్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన విజయ్, తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్న బాధితుడికి తొలుత మానసిక ధైర్యాన్ని (మోరల్ సపోర్ట్) అందించారు. అనంతరం, బాధితుడి శరీరం నుండి అవుతున్న తీవ్ర రక్తస్రావాన్ని అత్యంత నైపుణ్యంతో అదుపు చేశారు. ప్రమాద సమయాల్లో అత్యంత కీలకమైన శ్వాసనాళాన్ని (ఎయిర్‌వే) తనిఖీ చేసి, బాధితుడి శ్వాస సజావుగా సాగేలా చూశారు. ఈ విధంగా బాధితుడి పరిస్థితిని పూర్తిగా స్థిరపరిచిన (స్టెబిలైజ్) అనంతరం, తదుపరి మెరుగైన ఉన్నత వైద్య సంరక్షణ కోసం బాధితుడిని సురక్షితంగా ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి, ప్రాథమిక అత్యవసర చికిత్స పద్ధతులను పాటించి ఒకరి ప్రాణాన్ని కాపాడిన పిసి-348 విజయ్‌ను 4వ బెటాలియన్ కమాండెంట్ ఎన్.వి.ఎస్. శ్రీనివాసరావు, బెటాలియన్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. విజయ్ చూపిన మానవత్వం, విధి నిర్వహణ పట్ల అంకితభావం తోటి సిబ్బందికి ఆదర్శనీయమని కమాండెంట్ ఈ సందర్భంగా కొనియాడారు.





ఆయనలో మా నాన్నను చూసుకుంటున్నాను..



తమన్ ఎమోషనల్ కామెంట్స్! చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన తనకు బాలకృష్ణ తండ్రిలా అండగా నిలిచారని సంగీత దర్శకుడు తమన్ భావోద్వేగానికి గురయ్యారు. బాలయ్యను చూస్తేనే కొత్త ఎనర్జీ వస్తుందని తెలిపారు. ప్రస్తుతం వీరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న దాదా చిత్రంలోని దాదా ధమాకా ఫస్ట్ సింగిల్ నవంబర్ 13న విడుదల కానుంది. ఇందులో నర్గీస్ ఫక్రీ కూడా సందడి చేయనున్నారు. టాలీవుడ్ నట సింహం బాలకృష్ణ, తమన్ కలిసి పనిచేస్తున్నారంటే సినిమాపై అంచనాలు పెరిగిపోతాయి. ఈ కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంది. వీరిద్దరి కలయికలో సినిమా వస్తుందంటే చాలు, థియేటర్లలో బాక్సులు బద్దలవ్వాల్సిందే. అయితే కేవలం సినిమాల పరంగానే కాకుండా, వ్యక్తిగతంగానూ వీరి మధ్య ఒక గొప్ప అనుబంధం ఉంది. తాజాగా ఓ ఈవెంట్‌లో బాలకృష్ణ గురించి మాట్లాడుతూ తమన్ చాలా ఎమోషనల్ అయ్యాడు. అసలు తమన్ అంతలా భావోద్వేగానికి గురికావడానికి కారణమేంటో ఇప్పుడు చూద్దాం. బాలయ్యలో నాన్నను చూసుకుంటున్నాను: తమన్ చిన్న వయసులోనే తన తండ్రిని కోల్పోయాడు. ఆ లోటును బాలకృష్ణ చూపించే ప్రేమ, ఆప్యాయత భర్తీ చేశాయని తమన్ చెప్పుకొచ్చాడు. బాలకృష్ణ తనకు ఒక తండ్రిలాగా అండగా నిలుస్తారని, ఎప్పుడూ ధైర్యం చెబుతూ కలిసినప్పుడల్లా ఆశీర్వదిస్తుంటారని అన్నాడు. ఇక బాలయ్యతో కలిసి పనిచేస్తున్నప్పుడు ఆయన చూపించే ఆదరణ ఒక తండ్రి స్థానాన్ని గుర్తుచేస్తుందని తమన్ ఎమోషనల్‌గా మాట్లాడాడు. చూస్తేనే వచ్చేసే ఎనర్జీ, సూపర్ హిట్ కాంబో బాలకృష్ణను ఎదురుగా చూస్తేనే తనకు తెలియని ఎనర్జీ వచ్చేస్తుందని తమన్ తెలిపాడు. ఆ ఉత్సాహంతోనే ప్రతి సినిమాకు ఇంకా గొప్ప సంగీతం ఇవ్వాలనే కసితో పనిచేస్తున్నట్లు చెప్పాడు. అందుకే వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ', 'అఖండ 2', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి', 'డాకు మహారాజ్' సినిమాలు మ్యూజికల్‌గా, బాక్సాఫీస్ పరంగా భారీ విజయాలు అందుకున్నాయి.


గాడ్ ఆఫ్ వార్ పై ఊహించని సందేహాలు!



ఎన్టీఆర్-త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న 'గాడ్ ఆఫ్ వార్'పై ఆసక్తికర చర్చ నడుస్తోంది. భారీ బడ్జెట్, మైథలాజికల్ కథాంశం నేపథ్యంలో స్క్రిప్ట్‌పై మరింత కసరత్తు అవసరమని, సినిమా ప్రారంభం ఆలస్యం కావచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక స్పష్టత లేదు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం లాక్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పటికే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వచ్చేసింది. ఎన్టీఆర్ -డ్రాగన్- షూటింగ్ పూర్తి చేసిన అనంతరం -గాడ్ ఆఫ్ వార్- షూట్ లో నే పాల్గొంటారు? అన్నది అధికారిక సమాచారం. అటు గురూజీ కూడా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమాపై కొత్త సందేహాలు చక్కర్లు కొడుతున్నాయి. వివరాల్లోకి ఇక వెళ్తే ఇటీవలే త్రివిక్రమ్ డైరెక్ట్ చేసిన -ఆదర్శకుటుంబం- రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఇది రెగ్యులర్ స్టోరీ. బల్క్ బుకింగ్స్ ఓ కుటుంబ కథా చిత్రంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. కానీ అంచనాలు మాత్రం అనుకున్న విధంగా అందుకోలేదు. అటు -గాడ్ ఆఫ్ వార్- అన్నది భారీ పాన్ ఇండియా చిత్రం. త్రివిక్రమ్ కి ఇదే తొలి పాన్ ఇండియా చిత్రం. దాదాపు500 కోట్లకు పైగా బడ్జెట్ తో రూపొందించాల్సిన కథ. ఇలాంటి కథను ఎన్టీఆర్ తో గురూజీ ఎలా డీల్ చేస్తారు? అన్న దానిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకూ త్రివిక్రమ్ తెరకెక్కించిన సినిమాల శైలి వేరు. అతడు తీసిన కుటుంబం కథలు..స్టార్ ఇమేజ్..అతడి డైలాగ్ పవర్ తో సినిమాలు ఆడాయి. కారాల కళ్ళ పిల్లకు ఆది సైట్.. 'ఈగో రాజా' రౌడీ రాకసి ూూజవతీఅంవఎవత్ కానీ గాడ్ ఆఫ్ వార్ అన్నది పాన్ ఇండియా సినిమా. పైగా మైథలాజికల్ కాన్సెప్ట్. ఇలాంటి ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కించిన అనుభవం గురూజీకి లేదు. దీంతో పాటు బడ్జెట్ కూడా వందల కోట్లు వెచ్చించాల్సి వస్తుంది. అలాగే ఎన్టీఆర్ పాన్ ఇండియా ఇమేజ్ ను దృష్టి లో పెట్టుకుని తీయాల్సిన సినిమా. డ్రాగన్ రిలీజ్ అనంతరం హిట్ అయితే తారక్ ఇమేజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని గాడ్ ఆఫ్ వార్ ని గురూజీ డీల్ చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రారంభం కావడానికి మరింత సమయం పడుతుందనే కొత్త ప్రచారం తెరపైకి వస్తుంది. స్క్రిప్ట్ విషయంలో తారక్ ఎంత మాత్రం రాజీ పడరు. -దేవర- విషయంలో కొరటాలతో తారక్ ఎలా ఫైట్ చేసారు? అన్నది తెలిసిందే.



రాజమౌళి ముందే తొడలు గొడుతున్నారా?



రామాయణం తొలి భాగం వసూళ్లను వారణాసి అంతర్జాతీయ మార్కెట్‌తో పోలుస్తుండటంపై రాజమౌళి అభిమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రామాయణం నాలుగు రోజుల్లో రూ.500 కోట్ల వసూళ్లు సాధించగా, వారణాసిని 120 దేశాల్లో విడుదల చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు సినిమాల మార్కెట్‌ను పోల్చడం సరికాదంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. రాజమౌళి సంచలనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. తెలుగు సినిమాతోనే ప్రపంచ వ్యాప్తంగా మారు మ్రోగిన పేరు అది. -ఈగ-, -బాహుబలి-, -ఆర్ ఆర్ ఆర్- లాంటి చిత్రాలతో ఇండియా సహా వరల్డ్ నే షేక్ చేసిన సంచలనం. ఈ మూడు సినిమాలతోనే 4000 కోట్ల వసూళ్లతో తెలుగు సినిమా సత్తా చాటిన దిగ్గజం. గ్లోబల్ రిలీజ్ -వారణాసి-తో 5000 కోట్ల మార్కెట్ ను టార్గెట్ చేసిన నయా సంచలనం. రాజమౌళి ప్రతిభ చూసి హాలీవుడ్ దిగ్గజాలే ప్రశంసించిన లెజెండ్. బాలీవుడ్ అయితే జక్కన్న పనితీరుకే దాసోహమే అయిపోయింది.అంతటి లెజెండరీ ముందే తొడలు గొట్టే సైన్యం ఏపాటిది? అదీ సాంత గడ్డపైనే దర్శక-శిఖరంపైనే ఎటాకింగా? అంటే -ప్లూటు జింక ముందు ఉదాలి.. సింహం ముందు కాదు- అంటూ నటసింహ బాలయ్య చెప్పిన డైలాగ్ గుర్తు చేసుకోవాల్సిందే. వివరాల్లోకి వెళ్తే ఇటీవలే నితీష్ తివారీ తెరకెక్కించిన బాలీవుడ్ చిత్రం -రామాయణం- మొదటి భాగం రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. నాలుగు రోజుల్లోనే ఈ సినిమా 500 కోట్ల క్లబ్ లో చేరింది. ఇందులో 300 కోట్ల వసూళ్లు ఒక్క భారత్ నుంచి రాబట్టింది. రిమైనింగ్ వసూళ్లని విదేశాల నుంచి వచ్చినవి ఈ నేపథ్యంలో రామాయణం మొదటి భాగం విజయం నుంచి వారణాసికి ఇంటర్నేషనల్ డోర్స్ ఓపెన్ అయ్యాయి అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు రావడం ఆసక్తి కరంగా మారింది. ఈ విషయంలో రామాయణం టీమ్ అంతా సైలెంట్ గానే ఉన్నా? అక్కడి సోషల్ మీడయా సహా ఇతర మీడియా సంస్థలు వారణాసికి -రామాయణం- వసూళ్లే ప్రామాణికం అంటూ కొత్త పల్లవి అందుకుంది. దీంతో రాజమౌళి అభిమాన వర్గమంతా ఆ రెండు సినిమాల మార్కెట్ కి పోలిక ఏంటనే అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. -వారణాసి- చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాల్లో రిలీజ్ చేయ డానికి రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు.ూశ్రీంశీ =ముఎ - 21 ఏళ్లకే వంద సినిమాలతో సంచలనం! ఈ విషయాన్ని అధికారికంగానూ వెల్లడించారు. ఇంతవరకూ ఏ ఇండియన్ సినిమా ఇన్ని దేశాల్లో రిలీజ్ అవ్వలేదు. అలాంటింది రిలీజ్ పరంగా ఈ రెండు సినిమాలకు పోలిక ఏంటి? రాజమౌళి సినిమాకు రామాయణం ఇంటర్నే షనల్ మార్కెట్ డోర్స్ తెరుచుకోవడం ఏంటి? అంటూ జక్కన్న అభిమానుల్లు నవ్వేస్తున్నారు. హాలీవుడ్ నే టాలీవుడ్ వైపు తొంగి చూసేలా చేసిన లెజెండ్ గురించి తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? అన్న చర్చ సోషల్ మీడియాలో జరుగుతోంది.

కుర్రకారుకు కొత్త క్రష్..

ఆకట్టుకునే అందంతో! సీనియర్ నటుడు శ్రీకాంత్, ఊహ కుమార్తె మేధా మేక హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న మైత్రి ఇన్ లవ్ సినిమాతో వెండితెరకు ఎంట్రీ ఇస్తోంది. తాజాగా దీపావళి సందర్భంగా బ్లాక్ చుడీదార్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.ఈ మధ్యకాలంలో ఇండస్ట్రీకి సెలబ్రిటీల వారసుల రాక వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చేస్తోంది.. అటు నూతన నటీనటులతో పాటు ఇటు సెలబ్రిటీల వారసుల మధ్య పోటీ గట్టిగా సాగుతోంది. నువ్వా నేనా అనే రేంజ్ లో తమ అద్భుతమైన నటనతో, అత్యద్భుతమైన కథల ఎంపికలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. కథ కంటెంట్ బాగుంటే స్టార్డంతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తున్న నేపథ్యంలో యువ నటీనటులు కూడా సత్తా చాటుతున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పటికే ఇండస్ట్రీలోకి కొంతమంది సెలబ్రిటీల వారసులు అడుగుపెట్టి సత్తా చాటుతుండగా ఇప్పుడు మరో సెలబ్రిటీ కిడ్ కూడా ఎంట్రీ ఇచ్చేసింది.ఆమె ఎవరో కాదు ప్రముఖ సీనియర్ నటుడు శ్రీకాంత్, సీనియర్ హీరోయిన్ ఊహ దంపతుల కుమార్తె మేధా మేక. యువతను లక్ష్యంగా చేసుకుంటూ అందమైన ప్రేమ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది . మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 'మైత్రి ఇన్ లవ్' అనే చిత్రం ద్వారా వెండితెరకు పరిచయం అవుతోంది మేధా.. సహాయ దర్శకుడిగా తన కెరియర్ను మొదలుపెట్టి, హీరోగా ఇండస్ట్రీకి పరిచయమవుతున్న జై జస్తి ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. అలాగే పృథ్వీ వనం నూతన దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ గీతా రచయిత రామ జోగయ్య శాస్త్రి తనయుడు సాయి హర్ష ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



ప్రభుత్వ భూములపై గ్రానైట్ కన్ను

ఒకవైపు ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటూ పట్టాల కోసం ఏళ్ల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగు తున్న అర్వణపల్లి రైతులు.. మరోవైపు గ్రానైట్ పరిశ్రమ అధినేత పేరుతో 7.04 ఎకరాల అసైన్డ్ భూమి నమోదై ఉండటం చర్చనీయాంశంగా మారింది. తమకు పట్టాలు ఇవ్వాలని అధికారుల చుట్టూ కాళ్లకు చెప్పులు అరిగేలా తిరిగినా స్పందన లేదని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే సమయం లో బడా వ్యాపారవేత్తకు ప్రభుత్వ భూములు ఏ ప్రాతిపదికన పట్టా చేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అర్వణపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూములపై ఆక్రమణ ఆరోపణలు

రైతులకు దక్కని పట్టాలు.. బడా వ్యాపారవేత్తకు 7.04 ఎకరాలు?

పట్టాలకై తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదంటున్న రైతులు

ఆధారాలతో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గంధం భరత్..

కేసముద్రం, నవంబరు 9 (పీపుల్స్ డైరీ) : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్వణపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో మెడ్ వెస్ట్ గ్రానైట్ అధినేత కొల్లారెడ్డి రాఘవ రెడ్డి పేరుతో 7.04 ఎకరాల అసైన్డ్ భూమి నమోదైనట్లు పట్టాదారు పాస్‌పుస్తకంలో వివరాలు ఉన్నాయి. మరోవైపు గ్రామ పరిధిలో సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని గంధం భరత్ ఆధారాలతో సోమవారం కేసముద్రం మండల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

పాస్‌పుస్తకంలో 7.04 ఎకరాల నమోదు

తెలంగాణ ప్రభుత్వం పేరుతో జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకం నంబరు ు25080040274లో కొల్లారెడ్డి రాఘవ రెడ్డి పేరు, ఖాతా నంబరు 98గా నమోదయ్యాయి. 03-06-2020 తేదీతో ఉన్న వివరాల ప్రకారం అర్వణపల్లి సర్వే నంబరు 15/50లో 6.0000 ఎకరాలు, 15/51లో 1.0400 ఎకరాలు కలిపి మొత్తం 7.0400 ఎకరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. భూమి పొందిన విధానంగా అసైన్డ్ భూమి (డి-ఫారం పట్టా) అని నమోదు చేశారు.

పేద రైతులకు ఒక న్యాయం.. బడా వ్యాపారవేత్తకు మరో న్యాయమా?

గ్రామంలో భూమిలేని, నిరుపేద రైతులు ప్రభుత్వ భూములపై హక్కుల కోసం ఏళ్లుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ దరఖాస్తులను పరిశీలించి పట్టాలు మం జూరు చేయాలని పలుమార్లు అధికారులను కోరినా ఫలి తం లేదని చెబుతున్నారు. అలాంటప్పుడు గ్రానైట్ పరిశ్ర మ అధినేత పేరుతో 7.04 ఎకరాల అసైన్డ్ భూమి ఎలా నమోదైందని ప్రశ్నిస్తున్నారు. పట్టా మంజూరుకు సంబం ధించిన అర్హతలు, నిబంధనలు, అప్పటి అధికారుల పా త్రపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

మరో 20 ఎకరాలపైనా ఆరోపణలు

అర్వణపల్లి రెవెన్యూ పరిధిలో సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్లు గంధం భరత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణం, వర్గీకరణ, ప్రస్తుత వినియోగం, పహాణీలు, సెటిల్‌మెంట్ రికార్డులు, ఎఫ్‌ఎంబీ మ్యాప్‌లను పరిశీలించాలని కోరారు.

మూడు శాఖలతో సంయుక్త సర్వే చేయాలి

రెవెన్యూ, అటవీ, మైనింగ్ శాఖల అధికారులతో సంయుక్త సర్వే నిర్వహించి ప్రభుత్వ భూముల హద్దులను గుర్తించాలని గంధం భరత్ విజ్ఞప్తి చేశారు. అసైన్డ్ పట్టా మంజూరులో నిబంధనల ఉల్లంఘనలు లేదా ప్రభుత్వ భూముల ఆక్రమణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.



ప్రజావాణిలో ఫిర్యాదు నమోదు

నవంబరు 9న కేసముద్రం మండల ప్రజావాణిలో సమర్పించిన ఫిర్యాదును అధికారులు 9112600021 గ్రీవెన్స్ ఐడీతో నమోదు చేసి రెవెన్యూ శాఖకు కేటాయించారు. 30 రోజుల్లో ఫిర్యాదును సమీక్షించి పరిష్కరిస్తామని రసీదులో పేర్కొన్నారు. అర్వణపల్లి రైతులకు పట్టాల పంపిణీపై అధికారుల వైఖరి ఏమిటి? గ్రానైట్ పరిశ్రమ అధినేత పేరుతో నమోదైన 7.04 ఎకరాల అసైన్డ్ భూమి కేటాయింపు వెనుక ఉన్న వాస్తవాలేమిటి? సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూములపై వచ్చిన ఆరోపణల్లో నిజానిజాలేమిటి? జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నేతలకు పెద్దపీట..

మట్టివాడ, నవంబర్ 09 (పీపుల్స్ డైరీ) : భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గంలో వరంగల్ జిల్లాకు చెందిన పలువురు క్రియాశీలక నాయకులకు కీలక పదవులు లభించాయి. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం మహేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధులుగా మార్టిన్ లూథర్ పోలెపాక, దామెర సదానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా గరిగే మాధవి నియమితులయ్యారు. తమకు రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించినందుకు గాను నూతనంగా నియమితులైన వారు సోమవారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలకు వారు పుష్పగుచ్ఛాలు అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ లు వారికి శాలువాలు కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా దళిత సామాజిక వర్గాలలో బిజెపి విధానాలను బలంగా తీసుకెళ్లడానికి నూతన పదాధికారులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాదాసు రాజు, బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, మహమ్మద్ రఫీ, జన్ను ఉదయ్ పాల్గొన్నారు.

అకినేపల్లి మల్లారం రైతులకు ఎకరం ప్రభుత్వ స్థలం కేటాయించాలి

ధాన్యం ఆరబెట్టుకునేందుకు కల్లాల ఏర్పాటు చేయాలి - ఎంపీడీఓకు రాజమల్ల సుకుమార్ వినతి

మంగపేట, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : అకినేపల్లి మల్లారం గ్రామంలోని వరి రైతుల సమస్యలను పరిష్కరించి, ధాన్యం ఆరబెట్టుకునేందుకు కనీసం ఎకరం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ములుగు జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు రాజమల్ల సుకుమార్ సోమవారం మంగపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకినేపల్లి మల్లారం గ్రామంలో సుమారు 1,100 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారని, ప్రస్తుతం కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు గ్రామంలో సరైన స్థలం, కల్లాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం ఆరబెట్టుకునే సౌకర్యం లేకపోవడంతో కొందరు రైతులు విధిలేని పరిస్థితుల్లో పచ్చి ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయిస్తూ ఎకరానికి సుమారు రూ. 14 వేల వరకు నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పటికే పెట్టుబడుల కోసం అప్పులు చేసిన రైతులకు ఈ పరిస్థితి మరింత భారంగా మారుతోందని పేర్కొన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా చూడటంతో



పాటు, ధాన్యం ఆరబెట్టుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి అకినేపల్లి మల్లారం గ్రామంలో కనీసం ఎకరం ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి, రైతులకు ఉపయోగపడే విధంగా ధాన్యం ఆరబెట్టుకునే కల్లాలను ఏర్పాటు చేయాలని రాజమల్ల సుకుమార్ విజ్ఞప్తి చేశారు.

మండలంలోని పలు బాధిత కుటుంబాలకు పరామర్శ




మంగపేట, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల చనిపోయిన బాధిత కుటుంబాల ఇంటికి సోమవారం నాడు ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి,శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి,ఆర్థిక సహాయం అందించారు .అందులో భాగంగా ప్రొద్దూర్ గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో షారుక్(23) చనిపోగా ,వారి కుటుంబాన్ని కలిసి 5,000 రూపాయలను,ఇదే గ్రామానికి చెందిన మల్కపల్లి నరేష్ చనిపోగా వారి కుటుంబాన్ని కలిసి 5,000 రూపాయలను అందించారు. అదే విధంగా గంపోనిగూడెం గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోగు సమ్మయ్య అనారోగ్యంతో చనిపోగా వారి సతీమణి రమాదేవికి 5000 రూపాయలను అందజేశారు. పూరేడుపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు కొప్పుల మాణిక్యం బంధువు కొప్పుల విజయలక్ష్మి ఇటీవల పాముకాటుతో చనిపోయింది. మృతురాలికి నాలుగు నెలల చిన్న బాబు .వారి కుటుంబాన్ని పరామ ర్శించి 5,000 రూపాయలను అందజేశారు. అదేవిధంగా మంగపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ సోదరుడు కుడుముల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని మోట్లగూడెంలోని వారి ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. అనంతరం నిమ్మగూడెం గ్రామానికి చెందిన సామాజిక నాయకుడు మద్దెల వెంకటేశ్వర్లు తండ్రి చంద్రయ్య అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చింతకుంట గ్రామం లో కుంజా సుమంత్ ఇటీవల అనారోగ్యంతో చనిపోగా,దశదిన కర్మ ల నిమిత్తం 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి,జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖుర్బాన్ ఆలీ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నూనె లింగయ్య,పూజారి శ్రీనివాస్,ఎండి అయూబ్, కోరెం నర్సింహులు, అఫ్జల్,హైదర్ బుట్టో,సత్తర్ పాషా,దేవేందర్, గోపాల్, కోరం నగేష్, సంపద్ రెడ్డి కొమరం వెంకటేశ్వర్లు, అజ్జు, మునిగేలా మహేష్,మండల సంతోష్ వివిధ గ్రామాల గ్రామకమిటీ అధ్యక్షులు కొమరం పుల్లారావు,సోయం ఈశ్వర్,కొప్పుల మాణిక్యం ,రూపభద్రయ్య, మునిగేలా సాంబుల్ ,యూత్ నాయకులు హైమద్, కొమరం బాలకృష్ణ,అలీముద్దీన్, దిలీప్, సోషియల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, మునిగేలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి!

కరువు నివారణ చర్యలు చేపట్టాలి - ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు డిమాండ్

మట్టివాడ, నవంబర్ 09 (పీపుల్స్ డైరీ) : రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న 79 మండలాల్లో 42 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితా శాస్త్రీయంగా లేదని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు ఆరోపించారు. సోమవారం బాలరాజు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని సంగెం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి పక్కన ఉన్న గీసుకొండను వదిలేశారు అలాగే పర్వతగిరి మండలాన్ని ప్రకటించి వర్ధన్నపేటను వదిలేశారు, దుగ్గొండిని ప్రకటించి నల్లబెల్లి మండలాన్ని వదిలేశారు. ఒక్క హనుమకొండ జిల్లా తప్ప మిగతా జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా ప్రాంతాల్లో వర్షాభావం వల్ల వరి పంటలు ఎండిపోయాయి పత్తి సరైన దిగుబడి రాలేదు మొక్కజొన్న అంతంత మాత్రమే. ఇప్పటికే చెరువులు బావులు, బోరు బావులలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. పంటలను కాపాడుటకు కాలువల ద్వారా చెరువులలో నీరు



నింపుటకు ప్రభుత్వం కృషి చేయలేదు. విద్యుత్ లో ఓల్టేజీ వల్ల మోటార్లు కాలిపోతున్నాయి దీనికి తోడు ట్రూ ఆప్ పేర ప్రజల నుండి రూ.7,635 కోట్ల వసూలుకు రాష్ట్ర ప్రభుత్వం డిస్కమ్ లకు అనుమతి ఇచ్చింది. గ్రామీణ రైతులు ముఖ్యంగా కౌలుదారులు తీవ్రంగా నష్టపోయారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నమైంది. యాసంగి పంటలు పండే పరిస్థితి లేదు. వ్యవసాయ ఆధారిత పనులు చేసే ప్రజలు నగరాలకు వలస పోయే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్ ను క్రాప్ హాలిడేగా ప్రకటించి మళ్లీ అలా అనలేదని బుఖాయిస్తున్నది. ఈ యాసంగి సీజన్లో కేజ్ బచావో పేరుతో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో సదస్సులతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఇప్పటివరకు కరువు మండలాలు గా ప్రకటించిన గ్రామాలలో రైతులకు ప్రభుత్వపరంగా అందించాల్సిన పంట నష్ట పరిహారం గత రుణాల వసూలు నిలిపివేత వ్యవసాయ రుణాల పునర్నిర్మాణం పశుగ్రాసం మొదలగు చర్యలు ఇంతవరకు చేపట్టలేదు. కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ప్రకటించి చేతులు దులుపుకుందన్నారు.



ప్రజావాణిలో వినతులు స్వీకరించిన అదనపు కమిషనర్

వివిధ విభాగాలకు చెందిన 34 విజ్ఞప్తుల స్వీకరణ

మట్టివాడ, నవంబర్ 09 (పీపుల్స్ డైరీ): సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార నిమిత్తం అధికారులకు అందచేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు విభాగాల వారిగా ఇలా ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ 14, ఇంజనీరింగ్ 11, హెల్త్ అండ్ శానిటేషన్ 05, నీటి సరఫరా 03, రెవెన్యూ విభాగం 01 కలిపి మొత్తం 34 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ముఖ్య హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, సెక్రెటరీ అనిల్ బాబు, పన్నుల అధికారి రామకృష్ణ, ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒక బాటిల్.. రెండు కంపెనీలు!

శబరి వైన్స్ పక్కన బెల్ట్ షాప్‌లో కలకలం

బాటిల్ ట్యూబోర్గ్ ది.. స్టిక్కర్ కింగ్ ఫిషర్ ది..



కేసముద్రం, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : శబరి వైన్స్ పక్కన ఉన్న బెల్ట్ షాప్‌లో అమ్ముతున్న బీర్ బాటిల్ ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. చూడటానికి మామూలు బీర్ బాటిల్ లాగే ఉన్నా, దాన్ని జాగ్రత్తగా చూస్తే అందులో పెద్ద తేడా కనిపిస్తుంది. బాటిల్ మీద గాజు పైనే ట్యూబర్గ్ అని పెద్ద అక్షరాలతో చెక్కి ఉంది. కానీ అదే బాటిల్ కి కింగఫిషర్ ప్రీమి యం లగర్ బీర్ అనే స్టిక్కర్ అంటించి ఉంది. ఒక కంపెనీ బాటిల్ లో మరో కంపెనీ బీర్ ఎలా వస్తుంది అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ప్రజల అనుమానాలు ఇవే...!

వాడిన ఖాళీ ట్యూబోర్గ్ బాటిల్స్‌లో నకిలీ బీర్ నింపి, కింగ్ ఫిషర్ స్టిక్కర్ వేసి అమ్ముతున్నారా?
లేక కంపెనీ నుండే ఇలా పొరపాటున వచ్చిందా?
ఇది నిజంగా ఒరిజినల్ బీరేనా? లేక కల్తీ బీరా?
బెల్ట్ షాప్ లలో ఇలా బాటిల్స్ మార్చి అమ్మితే తాగే వాళ్ళ ఆరోగ్యం ఏం కావాలి అని యువకులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కల్తీ మద్యం తాగితే కడుపు నొప్పి, వాంతులు, కిడ్నీ, లివర్ సమస్యలు వస్తాయని, ప్రాణాలకే ప్రమాదం అని అంటున్నారు. ఈ బాటిల్ ఫోటో ఇప్పుడు వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతుంది. చూసిన ప్రతి ఒక్కరూ ఇదేం బీర్ అని ఆశ్చర్యపోతున్నారు.

స్థానికుల డిమాండ్..!

శబరి వైన్స్ పక్కన ఉన్న బెల్ట్ షాప్‌తో పాటు చుట్టుపక్కల బెల్ట్ షాప్ లలో వెంటనే ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ బాటిల్ ఎక్కడి నుండి వచ్చింది? ఎవరు సప్లై చేశారు? అని విచారణ చేసి నిజాలు బయట పెట్టాలని కోరుతున్నారు. నకిలీ మద్యం అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు. అధికారులు స్పందించి, ఈ బాటిల్‌ను స్వాధీనం చేసుకుని పరీక్షించి, నిజం తేల్చాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
మంగళవారం, 10 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 227

ఘనంగా గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలు

మొగుళ్ళపల్లి, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో. భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు జన్మదిన వేడుకలను నిర్వహించగా. మండల ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచుల సమక్షంలో. సోమవారం మొగుళ్ళపల్లిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మొగుళ్ళపల్లిలోని శ్రీ సాంబమూర్తి దేవాలయంలో ప్రధాన అర్చకులు భైరవభట్ల వెంకటేశ్వర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని అయన వీరాభిమానులు ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ప్రధాన కూడలిలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. స్వీట్స్, పండ్లు పంపిణీచేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసిలో ఉన్నటువంటి నిరుపేద


ఎమ్మెల్యేకు కేకు తినిపిస్తున్న సర్పంచ్ చాట్ల విజయ రవీందర్

కుటుంబాలకు ఆశాజ్యోతి ఆపద వస్తే నేనున్నానని 108 వాహనం కన్నా ముందుండే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, నిండు నూరేళ్లు జీవించి నిరుపేదలైన ప్రజలకు సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు కల్పించాలని రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వస్తుందని, తెలంగాణ క్యాబినెట్లో మంత్రిగా గండ్ర సత్యనారాయణ రావు పదవీ చేపట్టనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పుట్టినరోజు సందర్భంగా ప్రజల దీవెనలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఎల్లప్పుడు ఉంటుందన్నారు. భూపాలపల్లిలో గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా సుమారు మూడు సంవత్సరాల నుండి రోజుకు 18 గంటలు పని చేస్తూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎలక్షన్ అయినా కాంగ్రెస్ పార్టీ విజయమని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ జన్మ దిన వేడుకల్లో మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, పట్టణ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజు, క్యాతరాజు సాంబమూర్తి, మండ రవీందర్, బక్కిరెడ్డి, మంద సాంబయ్య, మంగళపల్లి శ్రీనివాస్, దండే వెంకటేశ్వర్ రెడ్డి, నీల రాజు, మంద సుధాకర్, ఎర్రబెల్లి కోటేశ్వరరావు, బొల్లపల్లి రాములు, గజ్జి రాజకుమార్, మెరుగు సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గండ్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్.పి. గణేష్

గణపురం, నవంబర్ 09 (పీపుల్స్ డైరీ) : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం గణపురం మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును సత్తన్న వీరాభిమాని, జిల్లా నాయకుడు ఆర్.పి. గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి భాస్కర్ రావు, గణపురం మండల కేంద్రంలోని వినాయక బస్టాండ్ కాంప్లెక్స్ యజమానులు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే గండ్ర సత్తన్న లక్ష్యం

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

శాయంపేట, నవంబర్ 9,(పీపుల్స్ డైరీ) : భూపాలపల్లి నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పనిచేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సత్తన్న జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలతో మమేకమవుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అందుకు భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. వేడుకలలో నాయకులు చల్లా చక్రపాణి, బాసాని చంద్రప్రకాష్, మారపెల్లి రవీందర్, వైనాల కుమార్, చిందం రవి, శానం కుమారస్వామి, సాధు నాగరాజు, కొమ్ముల భాస్కర్, కట్టయ్య, సదానందం, శరత్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలి

చిట్యాల, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో గండ్ర సత్యనారాయణ రావు జన్మదినాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం బాణసంచా కాల్చికార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని ఆ భగవంతుణ్ణి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ ముఖిరాల మధువంశీ కృష్ణ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య సీనియర్ నాయకులు చిలుకల రాయకోమురు గూట్ల తిరుపతి గుమ్మడి శ్రీదేవి గడ్డం కొమురయ్య సర్పంచులు గుంటుపల్లి నాగమల్లేశ్వర్ రావు కొడారి అశోక్ పర్లపెల్లి రవి కొడారి ఓదెలు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు జన్నె సురేష్ కర్రు లక్ష్మీ ప్రతాప్ రెడ్డి మటికి సుజాత రవీందర్ గాజే హేమలత అశోక్ నాయకులు బుర్ర శ్రీనివాస్ కొక్కుల సదానందం మెరుగు సంపత్ గుర్రపు తిరుపతి బుర్ర లక్ష్మణ్ కంచర్ల కిష్టయ్య ముద్దన నాగరాజు గ్రామశాఖ అధ్యక్షులు రేగూరి సమ్మిరెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కమ్యూనిస్టు నాయకుల శుభాకాంక్షలు



చిట్యాల, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకల్లో కమ్యూనిస్టు నాయకులు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ హాజరై ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతు బీమా రెన్యూవల్ చేయడంలో కాంగ్రెస్ విఫలం

బీఆర్ఎస్ పిడిసిల్ల మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి



మొగుళ్ళపల్లి, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : రాష్ట్రంలో రైతు బీమా రెన్యూవల్ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పిడిసిల్ల గ్రామ మాజీ సర్పంచ్. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, నైనకంటి ప్రభాకర్ రెడ్డి, ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైతు బీమా అమలుపై అనేక అనుమానాలు ఉన్నాయని, మరణించిన రైతు కుటుంబాల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పక తగులుతుందని, దేశానికి అన్నం పెట్టే రైతుల ఉసురు పోసుకుంటున్న ఈ ప్రభుత్వం తీరు సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ పిడిసిల్ల గ్రామ మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సరిగా పంటలు పండక, చేసిన అప్పులు ఎక్కువై, ఆర్థిక పరిస్థితి బాగాలేక, ఆత్మహత్య లేక అనారోగ్యంతో మరణించిన రైతు కుటుంబంలో కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకుంటాయి. పిల్లల చదువులు ఆగిపోతాయి, అప్పుల వాళ్ళు ఇంటి ముందు నిలబడతారు. అలాంటి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం తీసుకువచ్చిన 5 లక్షల పథకమే రైతు బీమా. ఇది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేయడం మాత్రమే కాదు, కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ అయినా సరే, రైతు బీమాను కొనసాగించారు. అలాంటి సమయంలోనే దాని అవసరం ఎక్కువని ఆయన నమ్మారు. ఎక్కడా ఆపకుండా రైతు బీమా రైతు బంధును కొనసాగించడం జరిగింది. ఇది రైతుల పట్ల ముఖ్యమంత్రికి ఉండవలసిన చిత్తశుద్ధి. మాటలు చెప్పడం కాదు, కష్టకాలంలో రైతులను ఆదుకోవాలి. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదనేది బీమా రెన్యూవల్ చేయకపోవడంతో స్పష్టంగా తెలంగాణ ప్రజలకు అర్థమవుతోంది.

పేర్లు మార్చే మోజులో రైతుల ప్రాణాలతో చెలగాటమా?

నీకు ఇష్టం ఉన్న వారి మీద పథకాల పేర్లు పెట్టుకోండి, కానీ బీమా రెన్యూవల్ చేయకుండా ప్రభుత్వం కావాలని రైతుల పట్ల అనాలోచితంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దుర్మార్గం. ఆగస్టు 14 తర్వాత ఇప్పటివరకు చనిపోయిన బీద రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి, మీ తప్పిదం వల్ల, బీమా రెన్యూవల్ చేయకపోవడం వల్ల ఈ మధ్య కాలంలో చనిపోయిన రైతు కుటుంబాలు రోడ్డున పడవలసి వచ్చింది. కేవలం ఇందిరమ్మ పేరు మార్చడం కోసం తెలంగాణ రాష్ట్రంలో అమాయకపు రైతులను గోస పెట్టడం సరికాదు. మళ్ళీ బీమా అప్లికేషన్లు తీసుకుంటామని ప్రభుత్వం కాలయాపన చేయడం తప్ప దాని వల్ల ఎలాంటి ఉపయోగం లేదు. చనిపోయిన రైతు తిరిగి వచ్చి మళ్ళీ అప్లికేషన్ పెట్టుకుంటాడా ఇది మోసం కాక మరేంటి?"

రైతు ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గుచేటు

ఒక పక్క యాసంగి పంటలు వేయద్దు, కరెంట్ ఇవ్వలేము అని ప్రభుత్వమే చెప్తూ, మరి రోజు రోజుకు పెరుగుతున్న రైతుల

ఇందిరమ్మ గృహ నివాసాల్లో దీపావళి వేడుకలు

.మట్టెవాడ, నవంబర్ 09 (పీపుల్స్ డైరీ) : వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 21వ డివిజన్ ఎల్బీనగర్లో కొండా దంపతుల ఆదేశం మేరకు వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లలో వారితో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాజీ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావుల ఆధ్వర్యంలో వరంగల్ తూర్పులో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్లు చాలావరకు పూర్తయి





ఇందిరమ్మ నివాసాలలో దీపావళి సంబరాలు ఘనంగా చేసుకుంటు న్నారన్నారు. స్థానిక ఇందిరమ్మ లబ్ధిదారులు మామిడాల వెంకట నాగలక్ష్మి, రాజు ఇంటిలో అలాగే సంగ ఇందిర ఇంటిలో ఆదివారం దీపావళి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా 37వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి వేడుకల్లో కూడా మీసాల ప్రకాష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ కీర్తన, వార్డ్ ఆఫీసర్ సాయికుమార్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ ఫుర్ఖాన్, కాంగ్రెస్ నాయకులు మారేడు నరసయ్య, ఎండి.అఫ్జల్, ఎండి.రబ్బానీ, గోల్కొండ వెంకటేశ్వర్లు, కె.కుమారస్వామి, రెడ్డిమల్ల స్వామి, ఎండి.జెము తదితరులు పాల్గొన్నారు.

15న జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికలు

మొగుళ్ళపల్లి, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో. నవంబర్ 15న జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్రీడాకారులు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకునేందుకు సహకరించి జిల్లా క్రీడాకారులు ఎన్నికల్లో పాల్గొనాల్సిందిగా బాల్ బ్యాడ్మింట న్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గూట్ల తిరుపతి, గుత్తికొండ సాంబయ్య మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశము తెలియజేశారు.

చట్టాల అవగాహనే ఖైదీల పునరావాసానికి తొలి మెట్టు

నర్సంపేట, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : చట్టాల అవగాహనే ఖైదీల పునరావాసానికి తొలి మెట్టు అని నర్సంపేట కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యూసఫ్ అన్నారు.నేరాల నుంచి విముక్తి పొంది, సమాజంలో మంచి పౌరులుగా జీవించాలనే ఉద్దేశంతో నర్సంపేట మహిళా ప్రత్యేక కారాగారంలో జైలు సూపరింటెండెంట్ స్రవంతి అధ్యక్షతన మండల న్యాయ సేవాధికార సంస్థ (ఎంఎల్ఎస్సి) ఆధ్వర్యంలో న్యాయ సేవా విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యూసఫ్ జైలర్ స్రవంతితో కలిసి మహిళా ఖైదీల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యూసఫ్
నర్సంపేట మహిళా జైలులో ఘనంగా న్యాయ సేవా విజ్ఞాన దినోత్సవం!
మహిళా ఖైదీలకు ఉచిత న్యాయ సహాయంపై ప్రత్యేక అవగాహన సదస్సు
కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి

చట్టాలపై అవగాహనే రక్షణ కవచం

ఈ సందర్భంగా న్యాయమూర్తి మహమ్మద్ యూసఫ్ ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడికి చట్టాలపై అవగాహన ఉండటం అత్యంత కీలకమని, ఇది ఎవరినైనా రక్షించే కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక లేమి కారణంగా న్యాయం పొందలేని పేదలకు, మహిళలకు చట్టబద్ధమైన సమాన న్యాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. మహిళా ఖైదీలకు రాజ్యాంగం వివిధ చట్టాలు కల్పించిన ప్రత్యేక హక్కులు, కోర్టుల ద్వారా ఉచిత న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) పొందే పద్ధతుల గురించి న్యాయమూర్తి సమగ్రంగా వివరించారు. ఎవరికైనా న్యాయపరమైన సలహాలు కావాలంటే జిల్లా లేదా మండల న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించవచ్చని తెలిపారు. ఖైదీలు గతాన్ని విడనాడి, జైలు జీవితాన్ని ఒక ఆత్మపరిశీలన వేదికగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. సత్ప్రవర్తనతో మెలగుతూ పునరావాసం దిశగా అడుగులు వేయాలని, సమాజంలో మళ్లీ గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యూసఫ్ ఆకాంక్షించారు. జైలు సూపరింటెండెంట్ స్రవంతి జైలులో ఖైదీల సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ రకాల మానసిక కార్యక్రమాల పట్ల వివరించారు. విజిటింగ్ అడ్వకేట్లు పి. సునీత, దివ్య మాట్లాడుతూ.. ఖైదీలకు చట్టపరంగా అందుబాటులో ఉండే బెయిల్ సదుపాయాలు, ఉచిత న్యాయవాది నియామకం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఇతర న్యాయ ప్రతినిధులు మహిళా ఖైదీలు పాల్గొన్నారు.






గుండె, నరాల డాక్టర్లను నియమించాలి : అరవింద్



చిట్యాల, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : గుండెకు మరియు నరాలకు సంబంధించిన డాక్టర్లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిలో నియమించాలని హాస్పిటల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ సచివాలయంలోని ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 100 పడకల జనరల్ ఆసుపత్రిలో గుండె నరాలకు సంబంధించిన డాక్టర్ లు లేకపోవడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. హనుమకొండ హైదరాబాద్ లాంటి దూరమైన ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గుండె నరాలు సంబంధించిన వ్యాధులు ఎక్కువ వస్తున్నందున వెంటనే భూపాలపల్లి 100 పడకల జనరల్ ఆసుపత్రిలో వీటికి సంబంధించిన డాక్టర్లను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే దీనికి సంబంధించినటువంటి అత్యంత టెక్నాలజీలకు సంబంధించిన పరికరాలను కూడా ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాం అన్నారు. అలాగే ఆస్పత్రిలో మూత్ర శాలలు మరుగుదొడ్లు సరిగ్గా లేకపోవడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో నీటి సమస్య చాలా ఎక్కువగా ఉందని వెంటనే పరిష్కరించాలని అలాగే రోగులకు సంబంధించిన రక్త పరీక్షలు సరైన సమయంలో పూర్తి చేసి ఇవ్వడం లేదన్నారు. అత్యాధునిక పరికరాలను ఆస్పత్రిలో ఏర్పాటు చేయాలని మెడికల్ కాలేజీకి సంబంధించినటువంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం అన్నారు. పై సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు, కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



బూర్గంపాడు, నవంబర్ 9(పీపుల్స్ డైరీ) : నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించ డంతో పాటు, ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక చేయూత అందించ డం ప్రభుత్వ బాధ్యతగా భావించి పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రం లోని రైతు వేదికలో ఆదివారం టేకులచెరువు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇందిర మ్మ ఇళ్ల మంజూరీ పత్రాలు, కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు స్వయంగా మంజూరీ పత్రాలు, చెక్కులను అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొం టున్న పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగక రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి గృహ నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని వివరించారు. అదేవిధంగా పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఆడబిడ్డల వివాహాలకు కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల ని ఎమ్మెల్యే సూచించారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ కుటుం బాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్ (ఎంఆర్ఓ), హౌసింగ్ ఏఈ, మండల అధ్యక్షుడు పి. సుధాకర్ రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్పణపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల వెలుగులో చీలిక..





కేసముద్రం, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : వేం నరేందర్ రెడ్డి సొంత ఊరు అర్పణపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల దీపావళి వేడుకలు రెండు వర్గాలుగా విడివిడిగా జరిగాయి. కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో ఆది వారం జరిగిన మా ఇందిరమ్మ ఇండ్ల దీపావళి వేడుకల్లో గ్రామంలోని రెండు వర్గాలు వేరు వేరుగా వేడుకలు జరుపుకున్నాయి. ఒక వర్గం ఒక చోట, మరో వర్గం మరో చోట ఇందిరమ్మ ఇండ్ల ముందు దీపాలు వెలిగించి దీపావళి జరుపుకున్నారు. ఒక వర్గం నాయకులు, కార్యకర్తలు తమ వర్గం లబ్ధిదారులతో కలిసి వేడుకలు జరపగా, మరో వర్గం నాయకులు, కార్యకర్తలు తమ వర్గం లబ్ధిదారులతో కలిసి వేరుగా వేడుకలు జరిపారు. రెండు చోట్లా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను సన్మానించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రెండు వర్గాలు విడివిడిగా కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. రెండు వర్గాల


రెండు వర్గాలుగా దీపావళి, కేక్ కటింగ్

నాయకులు వేరు వేరుగా కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులకు, గ్రామస్తులకు కేక్ పంచిపెట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను నిజం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామంలో ఎవరూ ఇండ్లు లేకుండా ఉండకూడదనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు.పండుగ వేళ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వు, ఆనందం నింపడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో రెండు వర్గాల నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ముస్లిం మైనారిటీలకు అన్యాయం

కారేపల్లి ఉర్దూ స్కూల్ మూసివేతపై బీఆర్ఎస్ నేత బానోత్ సుందర్‌లాల్ ఆగ్రహం







కారేపల్లి, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : వైరా నియోజ కవర్గం, సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి గ్రామపంచాయతీలో గల ఉర్దూ పాఠశాల మూతపడటంపై భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకులు బానోత్ సుందర్‌లాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యం, వైఫల్యం వల్లే ఈ పాఠశాల మూతపడిందని ఆయన నేరుగా ఆరోపించారు. ప్రపంచ ఉర్దూ దినోత్సవం నాడే ఉర్దూ పాఠశాల మూతపడటం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా బానోత్ సుందర్‌లాల్ మాట్లాడుతూ... “ముస్లింలకు కాంగ్రెస్ పార్టీనే కేంద్ర బిందువు (సెంటర్) అని గొప్పలు చెప్పుకునే నాయకులు, ఇప్పుడు కారేపల్లిలో ఉర్దూ పాఠశా ల మూతపడుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు?” అని ప్రశ్నించారు. ఓట్ల కోసం ముస్లిం మైనారి టీలను వాడుకునే కాంగ్రెస్ నాయకులకు, వారి పిల్లల చదువులు, ఉర్దూ భాషా రక్షణపై చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. మైనారిటీల విద్యా హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ వైఖరి ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సుందర్‌లాల్ స్పష్టం చేశారు. తక్షణమే స్పందించి మూతపడిన ఉర్దూ పాఠశాల ను పునఃప్రారంభించాలని, లేనిపక్షంలో మైనారిటీల పక్షాన బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌసుద్దీన్, తదితరులున్నారు.

ప్రజావాణికి వస్తున్న ప్రజలకు నిరాశే మిగులుతోందా?

అర్జీలు అందుతున్నాయి.. పరిష్కారాలే కనిపించడం లేదంటున్న బాధితులు! - మూడు నెలల ఫిర్యాదులపై జిల్లా యంత్రాంగం సమీక్ష చేపట్టాలి

మణుగూరు, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించాల్సిన ప్రజావాణి కార్యక్రమంపై మణుగూరు మండలంలో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి ప్రజలు పెద్ద ఆశతో వస్తున్నప్పటికీ, తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదనే అసంతృప్తి పలువురు ఫిర్యాదుదారుల్లో వ్యక్తమవుతోంది. అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నా వాటిపై తదుపరి చర్యలు ఏమి టో తెలియక బాధితులు అయోమయానికి గురవుతున్నా రు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడాలి. కానీ అర్జీ ఇచ్చిన తర్వాత దాని పరిస్థితి ఏమిటో తెలుసుకోవడానికి మళ్లీ కార్యాలయాలను ఆశ్రయించాల్సి వస్తోందని పలువురు చెబుతున్నారు. సమస్య పరిష్కా రమైందా? సంబంధిత శాఖకు పంపించారా? విచారణ ఎప్పుడు పూర్తవుతుంది? అనే విషయాలపై స్పష్టమైన సమాచారం అందకపోవడం ఫిర్యాదుదారులకు ఇబ్బంది గా మారుతోంది. భూ వివాదాలు, ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు తదితర సమస్యలపై ప్రజలు అధికారుల కు అర్జీలు సమర్పిస్తున్నారు. కొందరు దూరప్రాంతాల నుంచి ప్రయాణ ఖర్చులు భరించి కార్యాలయానికి చేరు కుంటున్నారు. తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకంతో వినతిపత్రం అందజేస్తున్నారు. అయితే అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగుతోందనే అభిప్రాయా లు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అధికారులు ఈ అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

మూడు నెలల ఫిర్యాదులపై స్పష్టత ఏది?


గత మూడు నెలలుగా మణుగూరు మండల ప్రజావాణి లో ఎన్ని దరఖాస్తులు అందాయి? వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి? ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి? ఇంకా ఎన్ని ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి? తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి బాధితులకు కారణాలు తెలియజేశారా? అనే అంశాలపై అధికారులు వివరాలు వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు ఎంతమంది హాజరవుతున్నారు? హాజరుకాని అధికారులపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? పరిష్కరించినట్లు నమోదు చేసిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో వాస్తవంగా చర్యలు చేపట్టారా? అనే అంశాలపైనా స్పష్టత రావాల్సి ఉంది. ఈ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచితే ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఎంతమేరకు సమస్యలు పరిష్కారమవుతున్నాయో తెలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

అర్జీ నుంచి పరిష్కారం వరకు పర్యవేక్షణ ఉండాలి!

ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖకు పంపించడం మాత్రమే కాకుండా, దాని పరిష్కారం పూర్తయ్యే వరకు అధికారులు పర్యవేక్షించా లని ప్రజలు కోరుతున్నారు. అర్జీ స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారుడికి రసీదు, తదుపరి చర్యల వివరాలు, పరిష్కార స్థితిని తెలియజేసే విధానం ఉండాలని సూచిస్తున్నారు. దీనివల్ల ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి తగ్గుతుందని అభిప్రాయపడుతున్నారు.

కలెక్టర్ దృష్టికి మణుగూరు ప్రజల సమస్యలు!

జిల్లా కలెక్టర్ మణుగూరు మండల ప్రజావాణి నిర్వహ ణపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నా రు. గత మూడు నెలలుగా అందిన దరఖాస్తులపై సమగ్ర సమీక్ష నిర్వహించి, పరిష్కారమైనవి, పెండింగ్‌లో ఉన్నవి, తిరస్కరించిన వాటి వివరాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పరిష్కరించినట్లు నమోదు చేసిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని కోరుతున్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజావాణిని ఆశ్రయిస్తున్న నేపథ్యంలో వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించి, ఎప్పటికప్పు డు పురోగతిని సమీక్షించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించే వేదికగా నిలవాలి తప్ప, అర్జీలు స్వీకరించి పక్కన పెట్టే కార్యక్రమంగా మారకూడదు. మూడు నెలల ఫిర్యాదులపై అధికారులు లెక్కలు వెల్లడిస్తారా? పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపిస్తారా? మణుగూరు ప్రజల విజ్ఞప్తులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాలి.



ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన సీపీ సునీల్ దత్

ఖమ్మం, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే (ప్రజాదివాస్) కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ పలువురు బాధితుల నుంచి ఫిర్యాదుల ను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన పలువురు బాధితులు తమ ఫిర్యాదులను పోలీస్ కమిషనర్‌కు అందజేశారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికా రులను ఆదేశించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక వివాదాలు, భూ తగాదాల విషయం లో ఫిర్యాదుల స్వభావాన్ని బట్టి చట్టప్రకారం స్పందించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకతతో పాటు బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

36 లక్షల స్త్రీ నిధి సొమ్ము స్వాహా!



ఏన్కూరు, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : ఏన్కూరుకు చెందిన ఓ గ్రామ దీపిక 36 లక్షల రూపాయల స్వాహా సంఘటన సోమవారం వెలుగు చూసింది. మూడు రోజుల నుండి స్త్రీ నిధి లావాదేవీలను ఆడిట్ బృందం పరిశీలించింది. ఈ క్రమంలో మహిళా సంఘాల సభ్యులు ప్రతినెల క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తున్నప్పటికీ, ఆ నగదును సంబంధిత ఖాతాల్లో జమ చేయకుండా గ్రామదీపిక సొంత అవసరాలకు వాడుకున్నట్లు తేలింది. 2019 సంవత్సరం నుండి నేటి వరకు 30 సంఘాలు, 125 మంది సభ్యుల నెలవారి సొమ్ము అక్రమాలకు పాల్పడింది. ఈ విషయమై సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో తాను సొంతానికి శ్రీనిధి సొమ్మును వాడుకున్నట్లు గ్రామ దీపిక లిఖితపూర్వకంగా తెలిపింది. ఈ గ్రామ సభలో శ్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ వేణుగోపాల చారి, ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఏపిఎం శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎల్లిరెడ్డిపల్లి విద్యార్థినులు



పినపాక, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : పినపాక మండలంలోని ఎల్లిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై పాఠశాలకు, మండలానికి ఘన కీర్తి తెచ్చారు. అండర్-17 బాలికల విభాగంలో పదో తరగతి చదువుతున్న మడకం హారిక, తొమ్మిదో తరగతి చదువుతున్న కొమరం సింధూర ప్రతిభ పీఎం శ్రీ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించారు. జిల్లా, జోనల్ స్థాయిలో జరిగిన ఎంపిక పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం విశేషం. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్న ఈ ఇద్దరు విద్యార్థినులు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఉపాధ్యాయులు తెలిపా రు. వారి ఎంపికపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అదే ప్రతిభను కనబరిచి విజయం సాధించి, పాఠశాలకు, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు



నర్సంపేట, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : కాంతుల పండుగ దీపావళి సందర్భంగా నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ తమ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. దీపాలు వెలిగిస్తూ, బాణసంచా కాలుస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపారు. ఈసందర్భంగా ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చీకటిపై వెలుగు విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సరికొత్త విజయాలు తీసుకురావాలని కోరుకుంటూ పట్టణ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఆదరణ సొసైటీ ఫౌండర్, ప్రెసిడెంట్ జాడి మాధవరావు పిలుపు



కరకగూడెం, నవంబర్ 09 (పీపుల్స్ డైరీ) : గ్రామీణ ప్రాం తాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఉచిత నైపుణ్య శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి సాధన దిశగా ముందడుగు వేయాలని ఆదరణ సొసైటీ ఫౌండర్, ప్రెసిడెంట్ జాడి మాధవరావు పిలుపుని చ్చారు. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా చేయడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా ఆదరణ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు మాధవరావు తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల అర్హులైన గ్రామీణ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మాధవరావు సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకుని, శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యవంతులుగా ఎదగడంతోపాటు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కుటుంబాలకు అండగా నిలవాలని జాడి మాధవరావు ఆకాంక్షించారు. ఆసక్తి గల వారు మరింత సమాచారం కోసం: ఆదరణ సొసైటీ చిరునామా: రోడ్ నంబర్ 2, కృష్ణనగర్ కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్. 8008005535, 9346005469 లకు సంప్రదించాలని సూచించారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
మంగళవారం, 10 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 227

ఖేలో ఇండియా పోటీల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



ఖమ్మం, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : స్థానిక సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో డిసెంబర్ 17 నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న ఖేలో ఇండియా జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో ఖేలో ఇండియా పోటీల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ఖేలో ఇండియా జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల నిర్వహణపై ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయస్థాయి పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు, సహాయక సిబ్బంది, సాంకేతిక నిపుణులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పోటీ కోసం మొత్తం 134 మంది జిల్లాకు వస్తున్నారని ఇందులో 64 మంది క్రీడాకారులు, 20 మంది సహాయక సిబ్బంది, 20 మంది సాంకేతిక సిబ్బంది, 24 మంది క్రీడా వాలంటీర్లు, ఇతరులు ఉంటారని తెలిపారు. వీరికి అవసరమైన వసతి సదుపాయాల కోసం చెక్‌లిస్ట్ ప్రకారం మొత్తం 74 గదులను ముందస్తుగా బుక్ చేయాలని ఆదేశించారు. క్రీడాకారులు, సిబ్బంది రాకపోకలకు ఇబ్బందులు లేకుండా 22 వాహనాలను ఏర్పాటు చేయాలని, వాహనాలు, హోటళ్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. స్టేడియంలో, ప్రతి హోటల్‌లో త్రాగునీరు, పారిశుధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి హోటల్‌కు ఒక లైజన్ అధికారిని నియమించి, సంబంధిత హోటల్ యాజమాన్యంతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు. పోటీలు జరిగే సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియానికి చేరుకునే రహదారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని పనులను నాణ్యతతో, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పోటీల సమయంలో క్రీడాకారులకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, సమీప ఆసుపత్రుల్లో అవసరమైన పడకలను ముందుగానే రిజర్వ్ చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి రామానుజం, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఆర్టీఓ జగదీష్, ఫైర్ అధికారి బి.అజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి.రంజిత్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, ఆర్‌అండ్‌బి, విద్యుత్ శాఖ అధికారులు, తహసీల్దార్, తదితరులున్నారు.

ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన కలెక్టర్



ఖమ్మం, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, ఎల్నినో నేపథ్యంలో పంట రుణాల వడ్డీ మాఫీ చేసి రెన్యువల్ చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పత్తికి, మిర్చికి 50 వేల రూపాయలు వరి పంటకు 30 వేల నష్ట పరిహారం ఇవ్వాలని, పంటల బీమా పథకం అమలు చేయాలని, కూరగాయల, పండ్ల తోటలను కోతుల బెడద నుంచి రక్షించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలం మోటమర్రి గ్రామ సర్పంచ్ ఎం. సురేష్ గ్రామ పరిధిలోని ఇసుక క్వారీ నుండి ఇసుక రవాణా కొరకు అధికారికంగా అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మైన్స్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెనుబల్లి మండలం జెడ్పీహెచ్ఎస్ కొండ్రుపాడు పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుని కేటాయించవలసిందిగా కోరుతూ గ్రామ పెద్దలు దరఖాస్తు సమర్పించగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ ప్రాధాన్యత క్రమంలో సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జిఓ 59 దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సంబంధిత జిల్లా అధికారులను అడిగి, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నవంబర్ 20వ తేదీలోగా పూర్తి చేయాలనీ, భూమి విస్తీర్ణం, హద్దులు, భూమి స్వభావాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలనీ సూచించారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులున్నారు.



ఇందిరమ్మ ఇళ్లలో పేదల ఇంట దీపావళి వెలుగులు!

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తోలెం కళ్యాణి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

పినపాక, నవంబర్ 9(పీపుల్స్ డైరీ) : దీపావళి పండుగ వేళ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఏళ్ల తరబడి సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేదల కల సాకారం కావడంతో వారి ఇళ్లలో పండుగ వెలుగులు మరింత శోభాయమానంగా మారాయి. పినపాక మండలంలోని పొట్టపల్లి, గడ్డంపల్లి గ్రామపంచాయతీల పరిధిలోని గడ్డిగూడెం, ఊలవచిలక గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తోలెం కళ్యాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో భరోసానిస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబాలను అభినందించారు. పండుగ రోజున సొంతింటిలోకి అడుగుపెట్టడం తమ జీవితాల్లో మరచిపోలేని మధురానుభూతి అని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొట్టపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య, మాజీ ఎంపీపీ పడగ నాగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోలం కృష్ణ, బడే కృష్ణ, పోలిన నాగేష్, పడగ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం - వైద్య సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరుపై క్షేత్రస్థాయిలో పరిశీలన

బూర్గంపాడు, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఉదయం బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆసుపత్రికి చేరుకున్న కలెక్టర్ వివిధ విభాగాలను సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ల్యాబ్, ఓపీ విభాగం, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజూ ఎంతమంది రోగులు వస్తున్నారు? వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారా? మందుల నిల్వలు సరిపడా ఉన్నాయా? వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా? అనే అంశాలపై వైద్యులు, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షల విధానం, రోగులకు అందిస్తున్న సేవలు, రికార్డుల నమోదు, నిర్వహణ తీరును కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన



వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద, సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన వైద్య ఆధారమని, వారికి నాణ్యమైన వైద్యం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రోగుల సమస్యలను సావధానంగా తెలుసుకుని, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి సకాలంలో చికిత్స అందించాలని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రోగులు చికిత్స కోసం వచ్చినప్పు డు వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన వాతావరణం కల్పించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు, వైద్య విభాగాలు, ల్యాబ్ తదితర ప్రాంతాలను నిరంతరం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మందుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సమయపాలన పాటించాలని, విధులకు క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణ వైద్య సహాయం అందేలా ఏర్పాట్లు ఉండాలని, 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనతో ఆసుపత్రి సిబ్బందిలో కొంత ఉత్కంఠ నెలకొంది. ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని పరిశీలిస్తూ వైద్య సేవల తీరుపై వివరాలు సేకరించడం విశేషంగా నిలిచింది. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రసాద్, డాక్టర్ అమరేందర్ రెడ్డి, ఇతర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి జీవో 25 సవరించాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్

ఏన్కూర్, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్.రంజాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం 13వ.మండల మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల పాలిట మరణ శాసనంగా ఉన్న జీవో 25 ను సవరించకుండా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయలేమని అందుకు జీవో 25 రద్దు కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ప్రకటన స్వాగతిస్తూ కేవలం ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలకు హాజరైతే సరిపోదని ఉపాధ్యాయులు పాఠాలు చెప్పించే పరిస్థితులు పాఠశాలలో కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్థికంగా నిధుల మంజూరు చేస్తూ నిధులను ఖర్చు పెట్టడానికి స్పర్శ్ పేరుతో విధించిన నిబంధనలను చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని అవినీతి జరగటానికి అవకాశం కల్పించిందని ప్రధానోపాధ్యాయులు బిల్లుల కోసం దుకాణాలు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ప్రభుత్వం కల్పించిందన్నారు.టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ





ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బకాయిపడిన నాలుగు డిఏలను, పిఆర్సీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు.ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని కోరారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్ వీటి పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, గిరిజన శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని,సి ఆర్టిలు, కేజీబీవీ, యుఆర్ఎస్ ఉద్యోగుల సర్వీస్‌లను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, డీఎస్సీ 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏన్కూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.రామ్ చంద్, ప్రధాన కార్యదర్శిగా మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీదేవి, సిహెచ్.శంకర్రావు కోశాధికారిగా బి. నరసింహారావు ఎన్నికైనారు. కార్యక్రమంలో శ్రీదేవి, శంకరరావు, రాఘవరావు,హతిరాం,, భావ్ సింగ్,బి.సింగ్య, లావణ్య, సింధు, సింధుశ్రీ, శేషయ్య, పుల్లయ్య, శ్రీనివాసరాజు, రమేష్,చంద్ర ప్రకాష్, రవికిరణ్, ఇసాక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి

ఎన్ఎస్ఎఫ్ మహాధర్నా

కరకగూడెం, నవంబర్ 09(పీపుల్స్ డైరీ) : ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ (చీఖీ) ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ మలిదశ ఉద్యమంలో 2009 నుంచి 2026 వరకు నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ కీలక పాత్ర పోషిస్తూ విద్యార్థుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన, పేద విద్యార్థులు అనేక విద్యా సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని హాస్టల్స్, గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరడం, సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హాస్టళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం లేదని, పౌష్టికాహార లోపం కారణంగా విద్యార్థులు రక్తహీనత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. కొన్ని పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు బోధించాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో విద్యార్థుల విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలకు మరమ్మతులు చేపట్టాలని, హాస్టళ్లలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సింగిల్ టీచర్ పాఠశాలలకు అదనపు ఉపాధ్యాయులను నియమించాలని ఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 13వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.. ఏజెన్సీ విద్యకు న్యాయం చేయాలి.. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి.. ఇదే ఎన్ఎస్ఎఫ్ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోగు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిడి గోపాల్, బాడిషా సువాస్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోగు సాయి తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూర్‌లో ఘనంగా దీపావళి సంబరాలు





ఏన్కూర్, నవంబర్ 9 (పీపుల్స్ డైరీ) : దీపాల కాంతులు, టపాసుల మోత, పిల్లల కేరింతల మధ్య మండల వ్యాప్తంగా దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ బాణాసంచా కాల్చారు. బాణాసంచా మోతతో గ్రామలు దద్దరిల్లాయి. రాకెట్లు ఆకాశంలోకి దూసుకెళ్లి మిరిమిట్లు గోల్పాయి. నేలపై భూచక్రాలు నిప్పులు చిమ్మాయి. దీపాల కాంతులతో గ్రామాలు వెలుగులు విరజిమ్మాయి. పరస్పరం దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ తమ ఇళ్లల్లో దీపావళి సంబరాలు జరిపారు. పండుగ సందర్భంగా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాలలో దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044, e-mail : peoplesdairydaily@gmail.com